KSR02B148C
E
ENTERED

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
డిసెంబరు 11, 2016

మనీ.. మనీ...



అభిషేక్

అమీర్

ట్రెండ్ మారింది

బాలీవుడ్‌లో అందం అభినయంతోపాటు వయసు ప్రామాణికంగా తారలను సినిమాల్లో ఎంపికచేయడం ఒకప్పటి ట్రెండ్. దీనికి పూర్తి భిన్నంగా వయసుపైబడిన పాత్రల్లో నటిస్తూ తమ సత్తా చాటుకుంటున్నారు నేటి తారలు. ఈ తరహా పాత్రల్లో 'కభీ కుషీ కభి గమ్' తదితర చిత్రాల ద్వారా బిగ్ బి అరంగేట్రం చేస్తే 'గురు' చిత్రంలో ఇదే తరహా పాత్రలో నటించాడు అభిషేక్. 'హిదుస్తానీ' చిత్రంలో నాలుగు పదుల కమల్ 70 ఏళ్లు పై బడిన వ్యక్తి పాత్రలో తన విలక్షణ నటనని కనబరిస్తే 'వీర్‌జరా' చిత్రంలో నాటి తరానికి చెందిన వీర్ పాత్రలో ఒదిగిపోయాడు షారుక్. సల్మాన్ ఇలాంటి పాత్రలకి చాలా కాలం దూరంగా వున్నా 'యెహ్ మజ్దార్' చిత్రంలో కొన్ని నిమిషాలు వయస్సు పైబడిన పాత్రలో నటించారు. 'కోయి మిల్‌గయా' చిత్రంలో రోహిత్ పాత్రలో కనిపించిన హృతిక్... ఆ చిత్రం సీక్వెల్స్ క్రిష్, 'క్రిష్-3'ల్లో వయసు పైబడిన పాత్రని పోషించాడు. బ్యాక్ టు ది ఫ్యూచర్ హాలీవుడ్ రీమేక్ చిత్రం యాక్షన్ రీప్లే. ఈ చిత్రంలో అక్షయ్, ఐష్ ఇద్దరూ 'ఆషికి-2' ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్ తల్లిదండ్రులుగా నటించారు. షివాయ్ చిత్రం కన్నా ముందు అజయ్ దేవ్‌గణ్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'యు మి ఔర్ హమ్'. ఈ చిత్రంలో కాజోల్ , అజయ్ ఇద్దరూ వైయసు పైబడిన పాత్రల్లో కనిపిస్తారు. ఈ ఫార్ములా ఫాలో అయిన నటుల్లో... రణ్‌బీర్ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్ర బర్ఫీ, బార్ బార్ దేఖో చిత్రాల్లో తక్కువ నిడివిలో వయసుడిగిన పాత్రలని పోషించారు. ఇదే తరహాలో తన కొత్త చిత్రం దంగాల్‌లో తొలిసారిగా ఐదు పదులు పైబడిన వ్యక్తి గెటప్‌లో కనిపించనున్నారు అమీర్ ఖాన్.

రణబీర్



హృతిక్‌రోషన్



కమల్‌హాసన్

ENTERED
KSR02B1UK

నేల నుంచి.. నింగి దాకా...



చుట్టూ ఎత్తైన పర్వతాలు. మైనస్ 20 డిగ్రీల తీవ్రమైన చలి వాతావరణం. మంచు మార్గాల మధ్య జనజీవనానికి వేలాది అడుగుల ఎత్తులో ఉన్న ఆ ప్రాంతానికి చేరుకోవటం ఒక సవాలులాంటిది. నరాలు మెలిపెట్టే చలిలో లెహ్‌లోని ఆ మారుమూల గ్రామాలకు ప్రయాణం మొదలు పెట్టింది ఒక మహిళ. ఢిల్లీ నుండి లధక్‌లోని సుదూర ప్రాంతాలకు చేరుకునేందుకు తను మొదలెట్టిన ఆ ప్రయాణం పేరే '17000 ఫీట్'. సామాన్య జీవనానికి దూరంగా ఉన్న వందలాది మంది బడి పిల్లలకు అత్యవసర వస్తువుల్ని అందిస్తూ వాళ్ల జీవితాల్లో ఆనందాన్ని నింపేందుకు కృషిచేస్తోంది సుజాత సాహు.

విశాలవంతమైన రోడ్లు, పెద్ద పెద్ద భవనాలు, విద్యుత్ కాంతులు, వీధి దీపాలు, ఎలివేటర్లు, ట్రైన్లు, కార్లు, రకరకాల పక్షులు, జంతువులు, రంగురంగుల పళ్లు కాయగూరలు, అధునాతన ఎలక్ట్రానిక్ పరికరాలు ఇలాంటివన్నీ ఆ చిన్నారులు కేవలం పుస్తకాల్లో మాత్రమే చూస్తుంటారు. సాధారణ జీవనానికి చాలా దూరంగా ఉన్న ఈ పిల్లలందరూ లేహ్‌లోని పర్వత ప్రాంతంలో ఉన్న మారుమూల గ్రామాలకి చెందినవారు. దట్టమైన మబ్బులని అందుకోడానికి బెత్తెడు దూరం మాత్రమే ఉందనిపించేలా ఉంటుంది లేహ్ ప్రాంతంలోని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల మెరక్. పంగాంగ్ టిసొ సరస్సుకి అతి సమీపంలో ఉంది ఈ ప్రభుత్వ పాఠశాల. భూభాగం నుండి 14 వేల అడుగుల ఎత్తులో ఉన్న ఈ పాఠశాలలో 35 మంది విద్యార్థులు. ఎముకలు కొరికే చలిని కూడా లెక్కచేయకుండా ఈ చిన్నారులు బడికి చేరుకుంటారు. లధక్‌లో దశాబ్దాల క్రితం ఏర్పడిన అతి పురాతన నగరం ఫొటొక్సర్. సుమారు 11 వేల అడుగుల ఎత్తులో ఉన్న ఈ గ్రామానికి చేరుకోడానికి లేహ్ నుంచి ఎనిమిది గంటల ప్రయాణం. కరెంట్, మొబైల్ ఫోన్ లాంటి అత్యవసరాలకు దూరంగా ఇప్పటికీ లేహ్‌లోని కొన్ని గ్రామాలున్నాయంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఇలాంటి గ్రామాలకి చెందిన వందకుపైగా విద్యార్థులు సుజాతా సాహు బృందం రాక కోసం నాలుగ్గంటల పాటు వేచిచూస్తుంటారు.

సాఫ్ట్‌వేర్ నుంచి కఠిన బాటలో...

అమెరికాలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం తెచ్చుకున్నా బోధనపై ఉన్న మమకారంతో ఆ ఉద్యోగాన్ని విడిచిపెట్టి ఢిల్లీలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు సుజాత. ఒకసారి లధక్ ప్రాంతానికి వెళ్లిన దట్టమైన చలిలో, క్లిష్టమైన ఒక మార్గం గుండా కాలి నడకన వెళుతున్న ఇద్దరు మహిళలని పలకరించారు. వాళ్లిద్దరూ లేహ్‌లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు స్కూల్ యూనిఫామ్‌ని అందించడానికి వారు రోజున్నర ప్రయాణంలో అక్కడికి చేరుకున్నారు. క్రమబద్ధతతో వాళ్లు పాటిస్తున్న విధులు తనని ఎంతగానో ఆశ్చర్యానికి గురిచేశాయి. వారి నుంచి కొంత సమాచారాన్ని సేకరించారు. ఢిల్లీకి తిరిగొచ్చిన కొన్ని రోజులకే లధక్ వైపు తన ప్రయాణం మొదలైంది. మిత్రుడు దవ జొర, భర్త సందీప్ సాహుతో కలిసి లధక్‌లోని ఓ మారుమూల గ్రామం లింగ్‌షెడ్‌కు ప్రయాణం మొదలైంది. మైనస్ 15 డిగ్రీల తీవ్ర చలిలో 17 వేల అడుగుల ఎత్తులోవున్న ఆ గ్రామాన్ని చేరుకోడానికి మూడు రోజులు పట్టింది. అక్కడి నుంచి ప్రభుత్వ పాఠశాలకు అడుగులు వేశారు. కొండకి అవతల వైపు వీళ్ల రాక కోసం వందకుపైగా చిన్నారులు ఎదురుచూస్తున్నారు. 20 గుర్రాలు, గాడిదలపై తీసుకెళ్లిన పుస్తకాలు, ఆట వస్తువులు, బట్టలని ఆ పిల్లలకి అందించారు. పర్వతాలు, సెలయేళ్లు తప్ప ఇతర ప్రపంచం తెలీని ఆ చిన్నారులకి ఆ వస్తువులు ఆనందాన్ని అందించాయి. 17 వేల అడుగుల ఎత్తుకు చేరుకున్న ఆ ప్రయాణం అందించిన స్ఫూర్తిగా '17000 ఫీట్' సంస్థకు నాంది పలికారు సుజాత సాహు. మారుమూల గ్రామాల్లోని విద్యార్థులకు చదువు చెప్పేందుకు ఇక్కడ వలంటీర్లకు శిక్షణ అందిస్తారు. వారి ద్వారా ఈ గ్రామాల్లో పిల్లలకి నాణ్యమైన విద్యని అందించడంతోపాటు అక్కడ వలసలని తగ్గించగలిగారు. ఆ గ్రామాల్లో శాశ్వత ఉపాధి అవకాశాలని కల్పిస్తూ వారు తిరిగి గ్రామ అభివృద్ధికి తోడ్పడేలా ప్రేరణనిస్తున్నారు. లధక్‌తోపాటు యుద్ధ ప్రభావిత కార్గిల్ ప్రాంతం ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తరాఖండ్, సిక్కిమ్‌లోని మారుమూల ప్రాంతాలకు ప్రతినెలా 'ది యూన్టన్' ప్రాజెక్టు ద్వారా ఈ సంస్థకు చెందిన వలంటీర్లు పిల్లలకు సులభ పద్ధతుల్లో పాఠాలని బోధించడంతోపాటు వివిధ సంస్థల నుంచి సేకరించిన వస్తువులని ఉచితంగా అందిస్తుంటారు. సాంస్కృతిక పోటీలను నిర్వహించి బహుమతులనందజేస్తారు. ఇప్పటికే ఈ సంస్థ వందకిపైగా లైబ్రరీలని స్థాపించడంతోపాటు పదిహేనుకు పైగా పాఠశాలలకు కావాల్సిన ప్రాథమిక సదుపాయాలని కల్పించింది. 'మ్యాప్ మై స్కూల్' జియో మ్యాపింగ్ సాంకేతికత ద్వారా లధక్ మారుమూల గ్రామాల్లోని 1000 పైగా పాఠశాలలని అనుసంధానం చేసి వాటిని ప్రపంచానికి తెలిసేలా చేయగలిగారు సుజాత సాహు. ట్రెకింగ్, ట్రావెలింగ్‌లో ఆరితేరిన వారి ద్వారా ఇలాంటి మరికొన్ని ప్రాంతాలని గుర్తించి అక్కడికి కూడా తమ సేవలని అందించే ప్రయత్నంచేస్తున్నారు సుజాత సాహు.

\- శారద

ఇండెక్స్

వివరం..................3

వెయిట్ లిఫ్టర్ల గ్రామం

స్టార్........4

ఎక్కడకీ చిన్నోడు

నవ్వుల్ పువ్వుల్......... 5

వింత లోకం...........10

నాడా కొట్టక్కర్లా

విజేత.............. 11

నడిచే మెమెరీ

కవిత్వమ్...............14

అమెరికా అబ్బాయి

మనీ..మనీ..

అట్టమీది కథ...6

సందర్భం - 12

తేనీటి
రంగూ రుచి

తెలుసా....................15

చలిచలిగా

కథ 16

గాలం

రుచి.....................21

ఉసిరిక జ్యూస్

బాల నేస్తాలు.............23

పామ్ పామ్ స్నోమ్యాన్

పద వికాసం.....
....24

వైకల్యాన్ని జయించొచ్చు

స్నేహ సంచికలో అట్టమీది కథగా వచ్చిన 'వైకల్యాన్ని జయించొచ్చు' వికలాంగులకు సోదరులందరికీ ఆత్మస్థైర్యాన్ని ఇచ్చే విధంగా రూపుదిద్ది అందించారు. కవిత్వమ్‌లో మాతంగి దిలీప్‌కుమార్ గారి 'నోట్లరద్దు' కవిత వర్ధమాన ప్రపంచాన్ని దర్పణం పట్టింది. కార్తీకదీపం కథాకర్త శమంతకమణి గారికి అభినందనలు. 'నాగాల సంబురం' మెక్సికో అంతర్లోకం దృశ్యాలు, విషయసరం జామా విశేషంగా ఆకర్షింపజేసాయి. జీవితాన్ని జయించిన 'మోతీ'కి జేజేలు. చదువుకోసం కృషి చేస్తున్న తసెస్సుమ్, తరన్నుమ్, రుబీనాలకు మా అందరి ప్రత్యేక ప్రశంసలు.

నేమాన సుభాష్ చంద్రబోస్,
విశాఖపట్నం

హేట్సాఫ్

మెక్సికో గుహల్లో 'సెనాట్' కొలనుల అద్భుత సౌందర్యానికి ముగ్ధులయ్యాం. నాగాల సంస్కృతి, సాంప్రదాయాలు, ఉత్సవాలు, వారి వస్త్రధారణలు ప్రత్యేకంగా ఆకర్షించాయి. గిరిజన మహిళ మోతి చెతన్య స్ఫూర్తి, జీవిత ధ్యేయం పలువురికి ఆదర్శం. వారణాసి దరి గ్రామంలో

చదువుపట్ల ఆసక్తిని పెంచిన యువత నిజంగా అభినందనీయులు. ప్రపంచంలో వున్న మొత్తం వికలాంగుల సంఖ్య, వివిధ దేశాల్లో వీరి శాతం నిర్ఘాంత పరిచింది. సివిల్స్ టాపర్ 'ఇరా సింఘాల్' కథనంలో వాస్తవాలు జలదరింప చేసాయి. ప్రపంచంలో బానిస బ్రతుకుల దుర్భరాన్ని అంకెల్లో చూపింది ప్రత్యేక వ్యాసం.

-టి. సత్యనారాయణమూర్తి,
విశాఖపట్నం

చదువు కోసం ఆ ముగ్గురు

చదువు కోసం ఆ ముగ్గురు అమ్మాయిలు పాటుపడడం మంచి విషయం. ఇటువంటి వారికి ప్రోత్సాహాన్ని అందిస్తే గ్రామాలకు మంచి జరుగుతుంది. కిసుక్కు చిత్రం బాగుంది. శరీర అవయవాల లోపం ఉన్న వికలాంగులు చాలా మందే ఉన్నారు. పుట్టుకతో వచ్చిన ఈ లోపాలన్నీ శరీరానికే కానీ ఆలోచనకు మనసుకు ఉండవని గ్రహించారు కాబట్టే వారు వైకల్యాన్ని జయించారు. ముఖ్యంగా స్టీఫిన్‌హ్యాకింగ్. ఇతను ప్రపంచ మానవాళికే స్ఫూర్తి. పల్లెలు అంతరించి పోయి పట్టణాలు అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో మొబిట్రాష్ సేవలు అందుబాటులోకి రావడం మంచి పరిణామం. బానిసత్వం ఇప్పుడుడే ఎక్కువగా ఉంది. కార్పొరేట్లు, ధనవంతులకి లాభాలు చేకూర్చుతున్న ప్రభుత్వాలున్నంత వరకు ఇది కొనసాగుతూనే ఉంటుంది. విభిన్న సంస్కృతులను కలిగిన భారత దేశంలో భాగమైన నాగాల్యాండ్‌లో అక్కడి ప్రజలు వారి సంస్కృతిని చక్కగా కాపాడుకుంటున్నారు. మెక్సికో అంతర్‌లోకాన్ని చక్కగా పరిచయం చేశారు. ప్రకృతి అందం అంటే ఇదే. ఇటువంటి అందాలను చక్కగా పరిచయం చేశారు.

బొడ్డేపల్లి కనకలక్ష్మి,
శ్రీకాకుళం

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

వివరం

వెయిట్‌లిఫ్టర్ల గ్రామం

దర్శకుడు శంకర్‌కు సతువాచారి జిమ్‌ల గురించి బాగా తెలుసో తెలీదో కానీ అచ్చు 'ఐ' సినిమాలోని 'మిస్టర్ ఇండియా'కు పోటీపడే బాడీ బిల్డర్ల వాతావరణం కనిపిస్తుందక్కడ. కులాల పరంగా వేరయ్యారనే లోపాన్ని... పోటీతత్త్వం ద్వారా కాస్త తగ్గించుకునే సాధన చూడొచ్చక్కడ. మిస్టర్ ఇండియాలే కాదు ఒలంపియన్లుగా బాడీబిల్డర్లను, వెయిట్ లిఫ్టర్లను అందించిన ఆ వ్యాయామశాల తమిళనాడులోని వెల్లూరుకు దగ్గరగా సతువాచారిలో ఉంది. అట్లాస్ జిమ్ నుంచి విడిపడిన మరో జిమ్‌తో పాటు ఇంకొన్ని కసరత్తు స్థలాలు దేశానికి చాలా మంది సైనికుల్ని, అధికారుల్ని, పోలీసుల్ని అందించాయి. మంచి-చెడు కలగలసిన ఆ వ్యాయామ గ్రామం దేశంలో చాలా చాలా ప్రత్యేకం.



సతీష్ కుమార్

అక్కడ వెయిట్ బార్ రాడ్‌ను పట్టుకుంటే నియంత్రణ శరీరం మీదే కాదు మనసు మీద అని ఒట్టు పెట్టుకోవాలి. గుర్తు పెట్టుకోవాలి. సినిమాలు, షికార్లుండవు. ప్రేయసుల ఊహలుండవు. కబడ్డీ, క్రికెట్‌లాంటి ఆటల్ని కొన్ని రోజులు పక్కనపెట్టేయాల్సిందే. కఠినంగా, నియమంగా దండీలు తీయాల్సిందే. బెంచ్ ప్రెస్సులు చేయాల్సిందే. సిగరెట్లు, మద్యం ఇతరత్రా వ్యసనాలుంటే దూరంగా ఉండాల్సిందే. జిమ్‌కు దగ్గరగా రావాలంటే మానేయాల్సిందే. లక్ష్యం బాగా గుర్తెరిగి కండరం బిగించాలి. బలం తీరెరిగి చెమటలు కక్కించాలి. ఇక్కడ తయారయ్యేవి ఆకర్షణీయమైన శరీరాలే కాదు... తీరైన దేహాలే కాదు... మెరుగైన భవిత, మంచి జీవితాలు కూడా. ఇక్కడకొచ్చే వాళ్లలో బాడీ బిల్డింగ్‌పై మక్కువతో వచ్చేవారి కంటే దాన్నే జీవితంగా మలచుకోవాలనే వారే ఎక్కువ కనిపిస్తారు.

అలాగే బాడీ బిల్డింగ్ ద్వారా లేదా శారీరిక ధృఢత్వం ద్వారా అందివచ్చే ఉద్యోగావకాశాల్ని దక్కించు కోవాలనే తపనతో వస్తారు. అదే ఇక్కడ నుంచి మెరికల్లాంటి క్రీడాకారులు, ఉన్నత ప్రభుత్వోద్యోగులు వచ్చారు. వారే ఈ జిమ్ నిర్వహణకు సాయమందిస్తూ పోతున్నారు. చూడ్డానికి ఏదో స్టోర్ రూమ్‌ల మాదిరి కనిపించే ఈ జిమ్‌ల్లో వ్యాయామ పరికరాలు కూడా పాత తరహావే. కొన్నయితే తుప్పు పట్టేందుకు రెడీగా ఉన్నట్టు తోస్తాయి. అలాంటి జిమ్ నుంచి ప్రపంచ స్థాయి క్రీడాకారులు ముఖ్యంగా ఒలంపియన్లు ఉన్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. వెయిట్ లిఫ్టర్ సతీష్ కుమార్ శివలింగం ఇక్కడ నుంచి ఒలంపిక్స్‌కు శిక్షణ పొందినవాడే. ఒలంపిక్స్‌కు ఈ జిమ్‌కు ఓ పోలిక పెట్టొచ్చు. ఒలంపిక్స్ పేరు గ్రీకులదే... ఈ జిమ్ పేరూ వారిదే. అట్లాస్ ఓ గ్రీకు దేవుడు. రెండు చేతులతో పైలోకాల్ని ఎత్తుకున్నట్టు అతడి విగ్రహాలుంటాయి. అది బాడీ బిల్డర్లకు ప్రేరణనిస్తుంది. బాగుంది కానీ ఆ అట్లాస్ పేరు పక్కనే వారి కులం పేరు తగిలించడమే లోపం. వివిధ కులాల పేర్ల మీద వ్యాయామశాలలు నడవడం కొత్తేం కాదు. కానీ ఇలా దేశం తరపున ఆడేవారికి అది అంటుకుంటేనే ఇబ్బంది. వేరే వారిని కస రత్తు చేయనీకపోవడం మరో లోపం. ఈ కుల ం కుమ్ములాటల వల్లే ఓ తరం తర్వాత కొందరు బాడీ బిల్డర్లు విడిపోయి మరో జిమ్‌ను కాస్త దూరంలో ఏర్పాటు చేసుకున్నారు. దానికి గాంధీజీ పేరు తగిలించారు. కులం పేరును అంటించేశారు. ఈ లోపాలు ఇలా ఉంటే ఇక్కడ నుంచి ఉత్తమ బాడీబిల్డర్లు వందలాది మంది తయారయ్యారు. కొన్నేళ్లకే పోటీలు పెరిగిపోయి పుట్టగొడుగుల్లా మరికొన్ని వ్యాయామశాలలు వచ్చాయి. కులాలకతీతంగా అందరూ కసరత్తు చేసుకునేందుకు ద్వారాలు తెరిచాయి. పోటాపోటీగా సాగే సాధన, కఠిన నియమ, నిబంధనలు, వ్యక్తిగత విచక్షణ ఇవన్నీ కలిసొచ్చి సతువాచారి ప్రాంతాన్ని ఆజానుబాహుల అడ్డాగా మార్చేశాయి.

బెంగళూరు-చెన్నై ప్రధాన రహదారిపై ఆవిన్ అనే పాల కేంద్రం పరిసరాల్లో ఉండే ఈ జిమ్‌ల్లో బరువు తూచే పరికరాలు, ఇతర సదుపాయాల మాటే ఉండేది కాదు. శరీర బరువును తూచుకునేందుకు ఆవిన్ అధికారుల్ని అడిగి పాల కాటాల్లో లెక్క చూసుకునేవారు. బండరాళ్లు కట్టుకుని కసరత్తులు చేసేవారు. ఇదంతా జిమ్ ఏర్పడిన 1970ల కథ. ఇప్పుడివే సినిమా కథల్లో చోటు సంపాదిస్తున్నాయి.

మోటార్ గదిలో..

వెల్లూరు వూర్హీస్ కళాశాలలో చదువుతున్న పంచట్చరన్, శివలు 1970లో కళాశాలలో నిర్వహించిన వ్యాయామ పోటీల్ని చూశారు. తమ కళాశాల బలుడికే మిస్టర్ వెల్లూర్ టైటిల్ రావడంతో బాడీ బిల్డింగ్‌పై ఆసక్తి పెరిగింది. తమ ఊరిలోని ఓ కొబ్బరి తోటలో ఓ మోటార్ గదిలో జిమ్ మొదలెట్టేశారు. సరైన పరికరాలు లేకున్నా సాధన చేయడంతో వీరిని చూసి మరికొందరు చేరారు. అలా తొలినాటి బిల్డర్లలో ఒకరైన తమిళ సెల్వన్‌కు ప్రభుత్వోద్యోగంతో పాటు కామన్‌వెల్త్ పోటీల్లో అవకాశం దక్కడంతో ఇక అట్లాస్ జిమ్ పేరు మార్మోగిపోయింది. దాదాపు ఈ తరహా జిమ్‌ల నిర్వహణను పూర్వ విద్యార్థులే చూసుకుంటారు. బలీయుల ప్రాంతంగా పేరొచ్చేయడంతో యువతులు కూడా బాడీ బిల్డింగ్‌పై దృష్టిపెట్టారు. తొలుత ఇళ్లలో కసరత్తులు చేసినా ఇప్పుడు మహిళల కోసమే ప్రత్యేకంగా ప్రభుత్వానికి చెందిన ఓ వ్యాయామ శాల అక్కడ నెలకొంది. అలా సతువాచారి బలం మరింత పెరిగింది. ✦

ఎక్కడికీ చిన్నోడు..!

నిఖిల్ ఓ హైదరాబాదీ. హైదరాబాదీ సినిమాకి పనిచేశాడు. అదేంటి తెలుగు సినిమా కదా అంటామంటే.. కేవలం ఆ ప్రాంతంలో మాత్రమే విడుదలయ్యే ప్రత్యేకత హైదరాబాదీ సినిమాలది. ఆ పేరే కొత్తగా ఉంటే అందులో పాత్ర వేసిన నిఖిల్ నటనకు స్కోప్ ఇంకెంత ఉంటుంది. అసిస్టెంట్ డైరెక్టర్‌గా రంగుల ప్రపంచంలోకి అడుగు పెట్టిన నిఖిల్ చిన్న చిత్రాల్లో ఒక పాత్ర వేస్తూ ఇప్పుడు ఆ సినిమాలకు పెద్ద హీరో అయిపోయాడు. 'సామి రారా' అని పిలిచిన చలన చిత్ర సీమ 'ఎక్కడికి పోతావు చిన్నవాడా' అని అతడు ఇంకెంత పై స్థాయికి చేరతాడోనని ఆశగా చూస్తోంది.

• నిఖిల్ హైదరాబాద్‌లోని బేగంపేటలో జన్మించాడు. నాన్న శ్యాం సిద్ధార్థ్. అమ్మ వీణా సిద్ధార్థ్.

• నిఖిల్‌కు ఒక చెల్లి, తమ్ముడు ఉన్నారు. తమ్ముడు రోహిత్ సిద్ధార్థ్ ఇంజినీరింగ్ చదువుతున్నాడు. చెల్లి సోనాలికి పెళ్లి అయింది.

• నిఖిల్ బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యను పూర్తి చేశాడు. స్కూలులో తనకు తాను 'బేగంపేట బాయ్'గా చెప్పుకొనేవాడు.

• హైదరాబాద్‌లోని ఎంజేసీఈటీలో బి.ఇ పూర్తి చేశాడు.

• 'హైదరాబాద్ నవాబ్స్' చిత్రానికి సహాయ దర్శకుడిగా సినీ రంగ ప్రవేశం చేశాడు.

• శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన 'హ్యాపీడేస్' చిత్రంతో తెలుగు చిత్ర రంగంలో తన నటనతో గుర్తింపు తెచ్చుకున్నాడు.

• హ్యాపీ డేస్ కంటే ముందు పలు చిత్రాలలో చిన్న చిన్న అతిథి పాత్రలు చేశాడు.

• తొలి సినిమా విజయవంతం కావడంతో నిఖిల్‌కు తెలుగు ప్రేక్షకులలో మంచి గుర్తింపు వచ్చింది.

• 2007లో అతి తక్కువ బడ్జెట్‌లో తీసిన కమర్షియల్ హిట్ చిత్రంగా హ్యాపీడేస్ నిలిచింది.

• నిఖిల్ మొదటి సోలో చిత్రం 'అంకిత్, పల్లవి అండ్ ఫ్రెండ్స్.'

• సంబరం (2003), హైదరాబాద్ నవాబ్ (2006), హ్యాపీ డేస్ (2007), యువత(2008), ఓం శాంతి, ఆలస్యం అమృతం 2010) వీడు తేడా (2011) , డిస్కో (2012), స్వామి రారా (2013), కార్తికేయ (2014), సూర్య వర్సెస్ సూర్య (2015), శంకరాభరణం, ఎక్కడికి పోతావు చిన్నవాడా (2016) చిత్రాల్లో నటించి కెరీర్ వేగం పెంచుకున్నాడు.

• 'సామి రారా', 'కార్తికేయ' సూపర్ హిట్ అయ్యాయి. రెండు చిత్రాల్లోనూ స్వాతినే జంటగా నటించింది. 'సామి రారా' 2013లో టాప్ 10 చిత్రాలలో ఇది ఒకటి. ఇది ఫిల్మ్ ఇండస్ట్రీలోనే డైనమిక్‌గా మారింది.

• కార్తికేయ చిత్ర విజయంతో విమర్శకుల నుంచి కూడా ప్రశంసలందుకున్నాడు నిఖిల్.

• ప్రపంచవ్యాప్తంగా 20 కోట్ల రూపాయల పైగా కలెక్షన్‌లు వసూలు చేసి బాక్సాఫీస్ హిట్‌గా నిలిచింది.

• రెండు చిత్రాలు వెంట వెంటనే హిట్ కావడంతో బండ్ల గణేష్ తీస్తున్న భారీ బడ్జెట్ సినిమాకు ఆఫర్ వచ్చింది. కానీ నిఖిల్ వేరే చిత్రాల షూటింగ్‌తో బిజీగా ఉన్నందున ఒప్పుకోలేదు.

• హ్యాపీడేస్, సామి రారా, యువత, కార్తికేయ, ఎక్కడికి పోతావు చిన్నవాడా దేనికదే విభిన్నమైన సినిమా. ఇలా అన్ని వైవిధ్యాల చిత్రాలలో నటించి అభిమానుల్ని సొంతం చేసుకున్నాడు.

• ప్రస్తుతం సుధీర్ వర్మ దర్శకత్వంలో వస్తున్న 'కేశవ' అనే చిత్రంతో మన ముందుకు రాబోతున్నాడు.

• అభిమాన నటుడు పవన్ కళ్యాణ్. చదువుకునే రోజుల నుండి ప్రతి సినిమాను మిస్ కాకుండా మొదటి రోజే చూస్తాడట.

• 'సూర్య వర్సెస్ సూర్య' చిత్రం కోసం అన్నం తినకుండా కేవలం క్యారెట్, దోస, ఫ్రూట్స్, ఎగ్‌లనే ఆహారంగా తీసుకుని 10 కేజీల బరువు తగ్గాడట.

• మాస్ రోల్స్ అంటే చాలా ఇష్టమట. సులభంగా చేస్తాడట. తను నటించిన 'యువత' ఫుల్ మాస్ మసాలా ఉన్న పాత్రలో చేశాడు.

•కొత్తదనం ఉన్న కథలనే ఎంచుకుంటాడు. కథ విన్న తర్వాత కొంత సమయం తీసుకుని నటించాలా? వద్దా? అని నిర్ణయించుకుంటాడట.

• కథ అంగీకరించాక దర్శక, నిర్మాతల పనుల్లో జోక్యం చేసుకోడనే పేరుంది.

– తల్లిదండ్రుల పాతికేళ్ల వివాహోత్సవాన్ని జరిపించాడు.

• నిఖిల్‌కు కమర్షియల్ చిత్రాల్లో నటించాలంటే భయమని ఓ సందర్భంలో చెప్పాడు. వాటిని చేయడం రిస్క్‌గా భావిస్తాడు.

• నిర్మాతకు లాభాలొస్తేనే తను విజయం సాధించినట్లు భావిస్తాడు నిఖిల్. సినిమా ప్రచార కార్యక్రమాల్లో రాజీపడడు.

• సినిమా హిట్, ఫ్లాప్ అనేది సహజమే అని తీసుకుంటాడు నిఖిల్.

• తన చిత్రాల తొలి కాపీని చూడడు. దీన్నో సినిమా సెంటిమెంట్‌గా 'సామి రారా' నుంచి తీసుకుంటున్నాడు. చూసిన వాళ్లు బాగుందంటే వింటాడు. కేవలం డబ్బింగ్‌లో తన పాత్ర ఎలా వచ్చిందనే చూస్తాడు.



నవ్వుల్ - పువ్వుల్

బై..బై

భర్త: త్వరగా పదా..(భార్యతో చిరాగ్గా)
భార్య: మీ స్నేహితుడిని చూడండి వాళ్లావిడతో ఎంత బాగా మాట్లాడుతున్నాడో!
భర్త: అవును మరి వాడొచ్చింది వాళ్లావిడని బస్సెక్కించడానికి, నేనొచ్చింది నిన్ను రిసీవ్ చేసుకోవడానికి.

డైరెక్ట్

టీచర్: చింటు డైరెక్ట్ స్పీచ్, ఇన్‌డైరెక్ట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పు?
చింటు: ఈ రోజు నా మీద కోపంతో మా నాన్న నన్ను తిట్టాడు. ఇది డైరెక్ట్ స్పీచ్
నిన్న మా అమ్మపై కోపం వచ్చినా నన్నే తిట్టాడు ఇది ఇన్‌డైరెక్ట్ స్పీచ్

తరుగు

కస్టమర్: ఆ స్నానాల సబ్బు ఎంత?
దుకాణదారు: ఇరవై రూపాయలు...
కస్టమర్: అంతకంటే తగ్గదా...?
దుకాణదారు: వాడుకుంటే అదే తగ్గుతుంది.



నాకు నచ్చిన కార్టూన్

- సత్యం

పన్నుపోటు

డాక్టర్: క్రితం సారి చెకప్‌కు వచ్చినపుడు మీ నోట్లో బంగారు పన్ను ఉండేది కదా ఏమయ్యింది?
సుబ్బు: మీ ఫీజు కోసం అమ్మేయాల్సి వచ్చింది

ఏం చేశారు?

వెంగళప్ప: చాలా బరువు తగ్గినట్టున్నారు! ఏం చేశారేంటి?
సుబ్బారావు: రోజూ రాత్రి పూట చపాతీలు తిన్నా.
వెంగళప్ప: భోజనానికి ముందా తర్వాతా....?

బంధుత్వం

చింటు: ఎర్త్‌కి మూన్‌కి ఉన్న రిలేషన్ ఏంటి?
బుజ్జి: బ్రదర్ అండ్ సిస్టర్
చింటు: ఎలా చెప్ప గలవ్
బుజ్జి: ఎర్త్ అంటే భూ'మాత', మూన్ అంటే చంద'మామ'. అందేకే వాళ్లిద్దరూ బ్రదర్ అండ్ సిస్టర్స్.

కిసుక్కు సిత్రం

మియావ్.. మియావ్.. మేస్ట్రో

అట్టమీది కథ

మనీ.. మనీ...

మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే. అందుకే మనీ ప్రపంచాన్ని శాసిస్తోంది. జీవన విలువలను అపహాస్యం చేస్తున్నది కూడా ఇదే. మానవ సంబంధాలను వ్యాపార సంబంధాలుగా మిగిల్చేసింది కూడా ఈ డబ్బు చుట్టూ అల్లుకున్న విష సంస్కృతే. మానవ నాగరికతతో పాటే పుట్టిన డబ్బు చివరికి ఈ విశ్వాన్నే పాదాక్రాంతం చేసుకునే స్థాయికి ఎదిగిపోయింది. జీవితావసరాలు తీర్చుకోవడానికి మనిషి రూపొందించుకున్న డబ్బే చివరికి అతనిని తన బానిసగా మార్చుకుంది. తాను లేనిదే మనిషి మనుగడ మృగ్యమైపోయినట్లే అన్నంతగా విస్తరించిన మనీ పుట్టు పూర్వోత్తరాలు పరిణామాలే ఈ వారం 'అట్టమీది కథ'

సమత
9493043888

ఈ భూమి మీద మానవ పరిణామం జరిగిన తర్వాత మనుషులు స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకుని సమూహాలుగా ఏర్పడి ఆహార ఉత్పత్తి దశలోకి అడుగుపెట్టిన నాటి నుంచి అదనపు ఉత్పత్తులను సమాజంలో వేరొకరికి అందించి దానికి ప్రతిఫలాన్ని ఆశించడం మొదలైంది. ఇదే వ్యాపారానికి నాందీ ప్రస్తావన. తమ దగ్గర ఉన్న వస్తువులను, అదనపు సరుకులను ఇతరులకు విక్రయించడం. దానికి బదులుగా వారిచ్చినదానితో తమకు అవసరమైనవి సంపాదించడం అనే ప్రక్రియలు ఈ డబ్బు ఆవిర్భావానికి ప్రేరణగా నిలిచాయి. చరిత్ర పుటల్లోకి తొంగి చూస్తే డబ్బు అనేది ఎన్నో పరిణామాలకు లోనై నేడున్న రూపానికి చేరినట్లు స్పష్టమౌతోంది. నాగరికత పెరుగుతున్న కొలదీ డబ్బు రకరకాల రూపాల్లోకి మారుతూ వచ్చింది.

ప్రాచీన కాలంలో అంటే ఇంకా గణతంత్ర రాజ్యాలు, రాజరికాలు లేని రోజుల్లో తెగలుగా జీవించిన కాలంలో వస్తుమార్పిడి పద్ధతి ద్వారా క్రయ విక్రయాలు జరిపేవారు. ఈ రూపాన్ని ఇప్పటికీ కొన్ని ఆదివాసీ సమూహాల్లోనూ, గిరిజన సంతల్లోనూ చూడొచ్చు. అయితే వస్తుమార్పిడి సమయంలో తమకు అవసరమైనవి కొనేవారి దగ్గర లేనప్పుడు, అమ్మకందారుకు మార్పిడి చేయగలిగిన వస్తువులను కొనేవారు ఇవ్వలేనపుడు ఈ విధానంలో లావాదేవీలు జరగడం కష్టమయ్యేది. అప్పుడు అరుదైన వస్తువులను వాటికి బదులుగా ఇచ్చేవారు. ఇలా కాలక్రమేణా అనేక రకాల విలువైన వస్తువులు, ఆల్చిప్పలు, గవ్వలు, బార్లీ, పూసలు మొదలైనవి డబ్బుగా చలామణి అయ్యాయి. సహజంగా అతి తక్కువగా లభించే విలువైన లోహాలు, మణి, మాణిక్యాలు, బంగారం, వెండి లాంటివాటిని డబ్బుగా ఉపయోగించేవారు. కొన్నాళ్లకు ఇది కూడా అంత ప్రయోజనకరంగా లేకపోయింది. ఒక ప్రాంతంలో ఇలా లభించే వస్తువులకు మరో ప్రాంతంలో తక్కువ విలువ ఉండడం, కొన్ని చోట్ల అది కూడా లేకపోవడంతో ఒకే విలువైన కొన్ని రకాల వస్తువులను రూపొందించుకోవాల్సి వచ్చింది. అదే డబ్బు. ఈ దేశంలో ఆర్యులు అడుగుపెట్టక ముందు నుంచే రాతి నాణేలు చెలామణిలో ఉన్నాయి. ఆవి చతురస్రాకారంలోని ముద్రికల రూపంలో ఉండేవి.

హరప్పా కాలం నుంచే...

హరప్పా–మొహంజదారో నాగరికతలో వెలుగు చూసిన పశుపతి, ఎద్దు బొమ్మల ముద్రికలు ఆనాటి డబ్బు అనే దానికి ప్రాథమిక రూపాలుగా చరిత్రకారులు భావిస్తున్నారు. క్రీ.పూ.3000 నుంచి క్రీ.పూ. 1500 వరకూ విలసిల్లిన ఈ నాగరికతలో లభించిన ఈ చిహ్నాల వంటివే సమకాలీనమైన ప్రపంచ నాగరికతల్లో లభించాయి. ఆనాటి కాలంలో దీనినే వ్యాపార లావాదేవీలకు ప్రధానమైన ద్రవ్యంగా వినియోగించేవారని స్పష్టమౌతోంది. ఆర్యుల దాడుల వల్ల మళ్లీ కొంతకాలం వస్తుమార్పిడి వ్యవస్థ కొనసాగింది. వస్తుమార్పిడి చేసుకున్న సరుకులను ఒక చోటు నుంచి మరో చోటుకు తీసుకువెళ్లడం కష్టం కావడం, అవి ఎక్కువ కాలం మన్నికగా, నాణ్యతగా ఉండక పోవడం వంటి సమస్యలుండేవి. వాటికి బదులుగా నాణేలను తయారుచేసుకుంటే ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తేలిగ్గా తీసుకువెళ్లడానికి వీలౌతుందని భావించారు. మహాజనపదాలు రూపొందడంతో వాటి ఆధ్వర్యంలో టంకశాలలు ఏర్పడి నాణేల ముద్రణ ఆరంభమైనట్లు తెలుస్తోంది. అప్పటికే వివిధ రకాల లోహాలు ఎక్కువగా అందుబాటులోకి రావడంతో వాటిని కరిగించి నాణేలుగా ముద్రించారు. క్రీ.పూ. 1000 నుంచి భారతదేశంలో లోహపు నాణేలు చెలామణిలో ఉన్నాయని కన్నింగ్‌హామ్ అభిప్రాయం. మనదేశంలో క్రీ.పూ. 6–7 శతాబ్దాలలో లేదా అంతకంటే కొంచెం ముందు నాణేలు తయారై ఉండవచ్చునని పి ఎల్ గుప్తాతో పాటు ఎక్కువ మంది చరిత్రకారులు ప్రతిపాదిస్తున్నారు. కచ్చితంగా నిర్ధారించ

ఇండో-గ్రీక్



శాతవాహన

హరప్ప మొహెంజోదారో

లేకపోవడానికి కారణం తొలినాటి నాణేల మీద పాలకుల వివరాలు లేవు. వాటి ఆచూకీ తెలుసుకోవడానికి ఉపయోగపడేవి సాహిత్య, పురావస్తు ఆధారాలే. మౌర్య సామ్రాజ్య కాలానికి చెందిన కౌటిల్యుడు తాను రాసిన అర్థశాస్త్రంలో దొంగ నాణేలను గురించి సీసం గనుల గురించి ప్రస్తావించాడు. గ్రీకులు, చైనీయులు, రోమన్లు, పర్షియన్లు క్రీస్తు పూర్వం 6,7 శతాబ్దాల్లో నాణేలు విడుదల చేసుకున్నారని స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి.

జనపదాల్లో మొదలై...

పోత పోసిన, ముద్రించిన నాణేలను ఎక్కువగా వాడుకలోకి తీసుకొచ్చింది స్థానిక 'జనపదాలే'. అప్పటికే ఈ దేశంలో చిన్నా పెద్ద వంద జనపదాలుండేవి. వాటిలో ఆంధ్ర జనపదం కూడా ఒకటి. చారిత్రక తొలికాలానికి చెందిన ఆంధ్ర జనపద నాణేలు కృష్ణా జిల్లా సింగవరంలో బయల్పడ్డాయి. ఈ వెండి నాణేలను స్థానిక రాజులే విడుదల చేశారని చరిత్రకారులు భావిస్తున్నారు. వీటిపై తెలుగు లిపి ఉండడాన్ని బట్టి తెలుగు భాష ప్రాచీనతకు కూడా ఉదాహరణలుగా ఇవి నిలిచాయి. ఈ నాణేల మీద అనేక ముద్రలు కనిపిస్తున్నాయి. జనపదాలలో సామ్రాజ్యాలు విడుదల చేసిన నాణేలు కూడా బయల్పడినాయి. ఆంధ్ర జనపదమే ఇందుకు గొప్ప ఉదాహరణ. అమరావతిలో దొరికిన 7668 నాణేలలో కనిపించిన రకాలు దేశంలో ఇంకెక్కడా కనిపించవు.

అణాలు.. మొహర్లు

మొఘల్ చక్రవర్తుల తర్వాత అధికంగా నాణేలు ముద్రించినవారు బ్రిటిష్ పాలకులే. వీరు ముద్రించిన నాణేలను బ్రిటీష్ ఇండియా నాణేలు, వీరి పాలన తర్వాత ముద్రించిన నాణేలను రిపబ్లిక్ ఇండియా నాణేలు అని వ్యవహరిస్తారు. 1834 నాటికి కొన్ని సంస్థానాలు, ఫ్రెంచ్, డచ్ ప్రాంతాలు మినహా మిగిలిన దేశమంతా ఈస్టిండియా కంపెనీ పాలన కిందకు వచ్చింది. అప్పటికే బ్రిటిష్ పాలకులు నాణేలను ముద్రిస్తున్నప్పటికీ, వాటిని మూడు ప్రెసిడెన్సీల నుంచి (మద్రాసు, బొంబాయి, కలకత్తా) మూడు రకాలుగా వెలువడుతుండేవి, వాటి పేర్లు, బరువులు, రూపాలు రకరకాలుగా వుండేవి. మూడు ప్రెసిడెన్సీల నుంచి ఒకే రకమైన నాణేలను ముద్రించాలని నిర్ణయించి కలకత్తా మింట్ కమిటి సూచనలు అమలు చేశారు. దీని ప్రకారం జరిగిన ముఖ్యమైన మార్పు బంగారు, వెండి నాణేల మీద బ్రిటిష్ రాజు బొమ్మని ముద్రించడం. అలా భారతదేశ నాణేల చరిత్రలో 1835 ప్రాముఖ్యత పొందింది. మొత్తం ఐదుగురు రాజుల బొమ్మలతో నాణేలు వచ్చాయి. క్వీన్ విక్టోరియా బొమ్మ గల నాణేలు 1840 -1901 వరకు ముద్రించారు. మొహర్, రూపాయి, అర్ధ రూపాయి, పావు రూపాయి, అణా, అర్ధ అణా, పావు అణా తదితర విలువలు గల నాణేలను బ్రిటీష్ పాలకులు ముద్రించారు. వీటిలో ఎక్కువగా వెండి నాణేలు కూడా ఉండేవి. అణాలు మాత్రం రాగి లోహంతో ఉండేవి.

రూపాయి.. రూపాలు

భారత అధికారిక ద్రవ్యం రూపీని తెలుగులో రూపాయి అంటారు. దీనిని షేర్ షా సూరి క్రీస్తుశకం 1540-45లో విడుదల చేసాడు. రూపాయి చెలామణీని భారతీయ రిజర్వు బ్యాంకు నియంత్రిస్తుంది. సంస్కృత పదమైన రూప్యకం (వెండి నాణెం) నుండి రూపాయి వచ్చింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో రూపాయిని రూపాయి, రూపీ, రుపయ్యా అని పలుకుతారు. అస్సామీ, బెంగాలీ భాషల్లో మాత్రం రూపాయిని టాకా అని పిలుస్తారు. మొదట్లో రూపాయి అంటే ఓ వెండి నాణెం. 19వ శతాబ్దంలోని బలమైన ఆర్థిక వ్యవస్థలు బంగారంపై ఆధారపడి ఉండేవి. ఆ సమయంలో అమెరికాలోను, ఇతర ఐరోపా ఆక్రమిత దేశాల్లోను అపారమైన వెండి నిల్వలను కనుక్కున్నారు. బంగారంతో పోలిస్తే వెండి విలువ పడిపోయింది. హఠాత్తుగా రూపాయి కొనుగోలు శక్తిని కోల్పోయింది. ఈ ఘటనను 'రూపాయి పతనం'గా పిలుస్తారు. బ్రిటిషు వారి కాలంలో రూపాయికి 16 అణాలు. ఒక్కో అణాకు 6 పైసలు లేదా 12 పై లు. 1815 వరకు, మద్రాసు ప్రెసిడెన్సీ ఫానం అనే ద్రవ్యాన్ని చెలామణీ చేసేది. 12 ఫానంలు ఒక రూపాయికి సమానం. స్వాతంత్ర్యానికి ముందు తిరువాన్కూరు రూపాయి, హైదరాబాదు రూపాయి, కచ్ కోరీ రూపాయి ఇలా పలు ప్రాంతాల్లో వివిధ రకాలుగా ఉండేది. 1947లో స్వాతంత్ర్యం వచ్చాక, వీటన్నిటినీ రద్దు చేసి భారత రూపాయిని దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టారు. 1957లో రూపాయికి 100 పైసలుగా నిర్ధారించి, ఈ పైసలను నయా (హిందీలో "కొత్త") పైసలుగా పిలిచారు. 'డేనిష్ ఇండియన్ రూపాయి'ని 1845 లోను, 1954 లో 'ఫ్రెంచి ఇండియన్ రూపాయి'ని, 1961లో 'పోర్చుగీసు ఇండియన్ ఎస్కుడో'ను తొలగించి ఆ స్థానంలో భారత రూపాయిని ప్రవేశపెట్టారు.

రూపాయి నాణెం (1862)

పది పైసలు

రూపీ... రువయ్యా

దేశవిభజన తరువాత మొదట్లో పాకిస్తాన్ భారత రూపాయినే వాడేది. దానిపై పాకిస్తాన్ ముద్ర వేసుకునేవారు. గతంలో కువైట్, బహ్రెయిన్, కతర్, యు.ఎ.ఇ, మలేసియాలలో కూడా భారత రూపాయినే అధికారిక ద్రవ్యంగా వాడేవారు. దేశం బయట చెలామణీ కోసమై, ప్రత్యేకంగా గల్ఫ్ రూపీని 1959 మే 1 నాటి చట్టసవరణ ద్వారా భారత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బంగారం దొంగ రవాణా ద్వారా దేశ విదేశీ మారక ద్రవ్యంపై వస్తున్న వత్తిడిని తగ్గించడానికి ఈ చర్య తీసుకున్నారు. 1966 జూన్ 6న భారత్ తన ద్రవ్య విలువను తగ్గించినపుడు అప్పుడు గల్ఫ్ రూపీని వాడుతున్న ఒమన్, కతర్, ఇప్పటి యు.ఎ.ఇ లోని దేశాలు దీని స్థానంలో తమ తమ ద్రవ్యాలను ప్రవేశపెట్టాయి. కువైట్ 1961 లోను, బహ్రెయిన్ 1965 లోను అదే పని చేసేసాయి. నేపాల్‌లో భారత్ సరిహద్దుకు దగ్గరి పట్టణాల్లో భారత రూపాయిని తీసుకుంటారు. భారతదేశం పాటు పాకిస్తాన్, శ్రీలంక, నేపాల్, మారిషస్, సీషెల్స్, మాల్దీవులు, ఇండోనేషియా ద్రవ్య కొలమానానికి సాధారణ నామంగా రూపీని ఉపయోగిస్తున్నారు. పూర్వం బర్మా, ఆఫ్ఘనిస్తాన్లలో కూడా ద్రవ్య కొలమానానికి రూపీని సాధారణ నామంగా ఉపయోగించారు. అమెరికన్ డాలర్ అంటే ఇప్పుడు ఎంతో గొప్పగా చూస్తాం. కానీ స్వతంత్రం వచ్చేనాటికి భారత్ రూపాయి, డాలర్

పదివేలు

విలువ ఇంచుమించు సమానం. అప్పటి డాలర్ విలువ రూపాయలల్లో కేవలం ఒక రూపాయి 30 పైసలు మాత్రమే.

కాగితాల్లోకి ఎక్కి...

లోహ నాణేల స్థానంలోనే కాగితం కరెన్సీని తొలిసారిగా చైనా దేశంలో ముద్రించారు. క్రీ.శ, 7వ శతాబ్దంలోనే చైనాలో కాగితం కరెన్సీ చెలామణిలో ఉందని చరిత్ర చెబుతోంది. రాగి, వెండి తదితర లోహాలతో తయారైన నాణేలే చలామణిలో ఉన్న భారత దేశంలో రూపాయి కాగితాలను మొదటగా ముద్రించినవారు 'బ్యాంక్ ఆఫ్ హిందూస్థాన్' (1770-1832), 'జనరల్ బ్యాంక్ ఆఫ్ బెంగాల్ అండ్ బీహార్' (1773-75), వారన్ హేస్టింగ్స్ స్థాపించిన బెంగాల్ బ్యాంక్ (1784-91)లు. దీని తర్వాత అన్ని రకాల కాగితపు కరెన్సీ నోట్లు 1861లో తొలిసారిగా బ్రిటిష్ ఇండియా కాలంలో వచ్చాయి. బ్రిటిష్ ఇండియా నోట్లలో మొదటిగా వచ్చిన 'విక్టోరియా పోర్ట్రైట్ సిరీస్' నోట్లను ముద్రించి, భద్రత కోసం రెండు ముక్కలుగా మధ్యలోకి కత్తిరించి, రెండు సెట్లుగా చేసేవారు. చింపినవాటిలో మొదటిసెట్ పార్శిల్‌ను బ్యాంకులకు పంపి, అది అందిందనే సమాచారం తెలిశాకే రెండో సెట్‌ని పంపించేవారట. తరవాత వాటిని మళ్లీ అంటించేవారు. 1861-1947 వరకూ బ్రిటిష్ ఇండియా రూపొందించిన రూ.1, రూ.5, రూ.10, రూ.50, రూ.100, రూ.500, రూ.1,000ల తోపాటు రూ.10,000 విలువైన నోట్లు చలామణిలో ఉండేవి. భారత ప్రభుత్వపు నోట్లను ముద్రించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1935లో ప్రారంభమైంది. ఆర్‌బీఐ విడుదల చేసిన మొదటి కాగితపు నోటు రూ.5. దాని మీద ఐదవ జార్జ్ చిత్రం ఉండేది. స్వాతంత్రానంతరం 1949లో ద్రవ్య వ్యవస్థ ఆర్.బి.ఐ అధీనంలోకి వచ్చింది. ఇది గత నోట్లతోపాటు రూ.5,000 నోట్లను కూడా చెలామణిలోకి తెచ్చింది. దేశ సార్వభౌమాధికారం, స్వతంత్రతకు చిహ్నంగా ఉండేలా నోట్ల రూపాన్ని ప్రభుత్వం క్రమంగా మార్చేస్తూ వచ్చింది.

నోటు పదివేలు.. నాణేం వేయి..

ఆర్‌బిఐ చరిత్రలో ఎక్కువ విలువ గల నోటు రూ. పదివేలదే. 1938, 1946ల మధ్య ఇవి చలామణిలో ఉండేవి. మళ్లీ 1954లో రూ.1000, రూ.5000, రూ.10,000 నోట్లను ప్రవేశపెట్టారు. ఆర్‌బీఐ చట్టాల ప్రకారం రిజర్వ్ బ్యాంక్ 10,000 నోటుకి మించి ముద్రించడానికి వీల్లేదు. అంతకు

రూపాయి-చరిత్ర

జనపదాల కాలం తర్వాత తొలిగా అవిర్భవించిన మగధ సామ్రాజ్యం, తర్వాత వచ్చిన గుప్తులు, కుషానులు, పల్లవుల పరిపాలనా దక్షత, చోళుల వైభవం, నవాబుల విలాసం, మొఘల్ పాదుషాల పరిపాలన, కృష్ణదేవరాయల కీర్తి, ఆంగ్లేయుల రాజభక్తిని చాటేవి నాణేలే. ఇలా ఎన్నో రకాల చారిత్రక అంశాలకు ఇవి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. మౌర్యుల కాలం నాటి నాణేలపై ఏనుగు, సూర్యుని బొమ్మలను ఎక్కువగా ముద్రించారు. వివిధ రాజుల కాలాల్లో విదేశీయులు ఇక్కడి ప్రజలతో విస్తృతమైన వ్యాపార సంబంధాలు కొనసాగించేవారని చెప్పడానికి ఎన్నో రకాల విదేశీ నాణేలు కూడా లభించాయి. కుషాణుల రాజు, కనిష్క వంశపు సామ్రాజ్యాధి పతులలో చివరివాడైన వాసుదేవుడు (క్రీ.శ. 202-233) ముద్రించిన నాణెం చూస్తే ఒక వైపున తన బొమ్మను, మరో వైపున 'ఓషో' అనే దేవత బొమ్మను వేయించాడు. సముద్ర గుప్తుని కాలం నాటి నాణేలపై గరుడ స్తంభపు బొమ్మలు, పడవల బొమ్మలు ముద్రించారు. శాతవాహన అనంతర కాలం నాటి ఉద్యోగ వర్గానికి చెందిన 'మహాతలవర', 'మహాసేనాపతి' అనే నాణేలు కోటిలింగాలలో లభించాయి. మగధ రాజ్యాన్ని మౌర్యుల తర్వాత శుంగులు, కాణ్వులు, తర్వాత ఆంధ్ర రాజులు వరుసగా పాలించారని ఈ నాణేలు స్పష్టం చేస్తున్నాయి. సుల్తానుల పాలనలో కూడా రకరకాల నాణేలు ముద్రించారు. మొఘల్ చక్రవర్తుల పాలనలో కూడా ఎన్నో రకాల నాణేలను ముద్రించారు. అవి ఇప్పటికీ ఆ కాలం నాటి చరిత్రని కళ్ల ముందుంచుతాయి. ఆంగ్లేయుల పాలన ప్రారంభం కాక ముందు నుంచీ ఈ దేశంలో వినియోగిస్తున్న 'రూపాయి' అనే నాణేన్ని తొలిసారిగా షేర్‌షా సూరి (1540-1545) ప్రవేశపెట్టాడు. ఆ రూపాయికి 40 రాగి నాణేల విలువ ఉండేది. ఆ తర్వాత కాలంలో ఇది రూపం, విలువ మారుతూ వచ్చింది. కానీ ఇప్పటికీ అదే పేరుతో కొనసాగుతోంది.



షేర్‌షా సూరి ముద్రించిన నాణేలు

చెయ్యొచ్చు. నాణాల విషయానికొస్తే రూ. వెయ్యి విలువ వరకూ ఏ సంఖ్యతో అయినా ముద్రించే వీలుంది. ఈ నేపథ్యంలోనే 1978లో రూ.5,000, రూ.10,000 నోట్లను రద్దు చేసిన భారత ప్రభుత్వం వివిధ రకాల నోట్లను అమల్లోకి తెచ్చింది. ఇందులోభాగంగానే 1970లో కొత్తగా రూ.20, రూ.50 నోట్లను, 1978లో రూ.100 నోటును, 1987లో రూ.500 నోటును, 2000వ సంవత్సరంలో రూ.1,000 రూపాయల నోట్లను చలామణిలోకి తెచ్చింది. ఇప్పుడు 2000 నోటు వచ్చింది. గతంలో రద్దు చేసిన చిన్న నోట్ల స్థానంలో

రూ.1, రూ.2, రూ.5, రూ.10 విలువ గల నాణేలను విరివిగా ప్రాచుర్యంలోకి తీసుకొచ్చారు. ఈ యేడాది నవంబర్ 8న కేంద్ర ప్రభుత్వం అప్పటికి ఉన్న రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. పెద్ద నోట్లు వలన నకిలీ నోట్లు, నల్ల ధనం పెరిగిపోతోందని ప్రధానమంత్రి మోడీ ప్రకటిస్తూ కొత్తగా రూ.2000 నోటును ప్రవేశ పెట్టారు. కొత్త రూపుతో రూ.500 నోటును కూడా ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. మిగిలిన రూ.100, రూ.50, రూ.20 విలువ గల నోట్లని రద్దు చేయకుండా అవి చెలామణిలో ఉంచుతూ వాటి విలువతో కొత్త నోట్లని ప్రవేశపెడుతున్నట్లు ఆర్.బి.ఐ ప్రకటించింది. అయితే రద్దుచేసిన నోట్ల స్థానంలో అందుబాటులో ఉంచాల్సిన నోట్లకు మధ్య పొంతన లేకపోవడంతో అన్ని వ్యవస్థలూ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయి.

గాంధీగిరి...

ప్రస్తుతం అమల్లో ఉన్న బ్యాంకింగ్ సీరిస్ నోట్లను మహాత్మాగాంధీ సీరిస్‌గా వ్యవహరిస్తున్నారు. 1996 నుంచి భారత కరెన్సీలోని అన్ని నోట్లపై మహాత్మ గాంధీని తప్పక ముద్రించాలనే ఆదేశాన్ని కేంద్రం ప్రభుత్వం అధికారికంగా జారీ చేయడంతో ఆర్.బి.ఐ దానిని అమలు చేస్తోంది. రూపాయి నోటును కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ జారీ చేస్తుంది. ప్రస్తుతం ఈ నోట్లు అంతగా చలామణిలో లేవు. మిగిలిన అన్ని నోట్లని, నాణేలనీ భారతీయ రిజర్వ్‌బ్యాంకు జారీ చేస్తుంది. ఆయా నోట్ల మీద ఆ నోటు విలువ 17 భారతీయ భాషల్లో ముద్రిస్తారు. నాణేలన్నిటినీ భారత ప్రభుత్వపు నాలుగు మింట్లలో ముద్రిస్తారు. నోట్లను నాసిక్, దేవాస్, సల్బోని, మైసూరు, హెూషంగాబాద్‌లలో ముద్రిస్తారు. నోట్లూ, నాణేలు వేరువేరు పరిమాణాలు, రంగుల్లో ఉంటాయి. చదువురానివారు, దృష్టిలోపాలు కలవారు గుర్తించడానికి వీలుగాను, ఇతర భద్రతా ఏర్పాట్లు ఉంటాయి.

సిత్రాలు.. అంతాలు

నాణేలు కేవలం వాణిజ్యపరమైన అవసరాల్లోనే కాదు. ఇతర ప్రయోజనాలకు కూడా కొన్ని సార్లు వినియోగించారు. ఇవి చరిత్రలో చిత్రాలు చేశాయి. చరిత్ర పుటల్లోకి మరోసారి తొంగిచూస్తే... బుద్ధునితోపాటు భిక్షువుల నివాసం కోసం సుదత్తుడు అనే వ్యాపారి శ్రావస్తి పరిసరాల్లో గల జేత రాజుకు చెందిన తోటని కొని కానుకగా ఇచ్చేందుకు ఆ మొత్తం విస్తీర్ణంలో ఎన్ని బంగారు నాణేలు పడతాయో అంత ధనం కోసం తన

సర్వస్వాన్ని అర్పించాడు. ఆ కాలానికే బంగారు నాణేలు చెలామణిలో ఉన్నాయని, రాజ వంశీయులు కన్నా సమాజంలో వ్యాపారులు సంపన్నులుగా ఉండేవారని తెలుస్తోంది.

14వ శతాబ్దికి చెందిన ఢిల్లీ సుల్తాన్ మహమ్మద్ బిన్ తుగ్లక్ తన సామ్రాజ్యంలో అప్పటి వరకూ ఉన్న పాత నాణేల నగదు రద్దు చేసి కొత్త నగదును ప్రవేశపెట్టాడు. నిర్దిష్ట పరిమాణాల్లోని బంగారం, వెండికి అంతే విలువ కలిగిన రాగి, కంచు నాణేలు మారకం చేసుకోవడానికి తుగ్లక్ అనుమతించాడు. ఈ కొత్తనాణేలను 'టంకా'లని అనేవారు. ఈ టంకాలను రూపొందించడంలో సరైన జాగ్రత్తలు తీసుకోలేదు. నకిలీ టంకాలను నిరోధించడంలో తుగ్లక్ ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారు. దీంతో మార్కెట్‌లో నకిలీ టంకాలు వెల్లువెత్తాయి. ప్రజలు రాగి, కంచుతో దొంగ నాణేలు తయారు చేసి ప్రభుత్వం నుంచి విలువైన బంగారం, వెండి నాణేలను తీసుకోసాగారు. తుగ్లక్ సామ్రాజ్యంలో ప్రతి గృహమూ ఒక టంకశాలగా మారిపోయిందని ఆనాటి చరిత్రకారుడు ఒకరు రాశారు. అంతా అస్తవ్యస్తమై, టంకాలు రద్దు కాబడి ఆ తర్వాత దౌలతాబాద్ కోట బయట కుప్పలుగా పోశారని మరొకరు రాశారు.

మూడో ఘటన విజయనగర సామ్రాజ్య పతనానికి సంబంధించినది. 1565 జనవరి 23న రక్కసి తంగడి యుద్ధంలో దక్కన్ సుల్తానులు, ఆళియ రామరాయల పక్షాల సైన్యాలు ఒకదానికొకటి ఎదురుపడ్డాయి. రామరాయలు పల్లకీ దిగి ఒక ఎత్తైన సింహాసనమెక్కి తన బంగారు నాణేలు విరజిమ్ముతూ సైన్యాన్ని ఉత్సాహపరచాడు. వారి దాడులతో సుల్తానుల కూటమి సైన్యం వెనక్కు కొంచెం తగ్గింది. ఎవరో ఆలోచనో కానీ మధ్యభాగంలోని కూటమి సైన్యం ఫిరంగులలో రాగి నాణేలను కూరి విజయనగర సైన్యంపై పేల్చింది. ఈ రాగి నాణాల దాడికి వేలాది సైనికులు బలయ్యారు. సైన్యం అంతా చెల్లాచెదురయింది. ఈ హడావుడిలో రామరాయలు గద్దె దిగి, మళ్లీ పల్లకి ఎక్కబోయాడు. సరిగ్గా అదే సమయానికి ఫిరంగుల మోతలకు బెదిరిన కూటమి సైన్యంలోని ఓ ఏనుగు పరిగెత్తుకుంటూ రామరాయల పల్లకీ వైపు వచ్చింది. అదిచూసి భయపడిన బోయీలు పల్లకీని వదిలేసి పరుగెత్తారు. కిందపడిపోయిన రామరాయలు తేరుకుని లేచి గుర్రమెక్కేలోగా హుసేన్ నిజాం షా సైన్యం రామరాయలను పట్టుకుని బంధించింది. హుసేన్ షా స్వయంగా రామరాయల తల నరికి యుద్ధభూమిలో పైకెత్తి ప్రదర్శించాడు. అలా విజయనగర సామ్రాజ్యం అంతమైంది.

ప్రమాణ పత్రాలే పెద్ద నోట్లు

చాలామందికి తెలియని విషయం ఏమిటంటే కరెన్సీ అంటే వాస్తవానికి రూపాయి నోటు మాత్రమే. మిగిలిన నోట్లన్నీ ప్రామిసరీ నోట్లు. రూపాయి నోటు వరకు కేంద్ర ప్రభుత్వం ముద్రిస్తుంది. రూపాయి కరెన్సీ నోటు తప్ప మిగిలిన నోట్లకు ఆర్.బి.ఐ గవర్నర్ బాధ్యత వహిస్తారు. అందువలన ఈ నోట్లపై 'ఐ ప్రామిస్ టు పే' అన్న ప్రామిస్ తో గవర్నర్ సంతకం ఉంటుంది. రూపాయి నోటుపైన మాత్రం గవర్నర్ సంతకం ఉండదు. రూపాయి అనేది భారత దేశం యొక్క ప్రాథమిక కరెన్సీ. మిగిలిన డినామినేషన్‌తో కూడిన నోట్లన్నీ కేంద్ర ప్రభుత్వం యొక్క కరెన్సీ అధికారం తరపున ఆర్.బి.ఐ బాధ్యత వహిస్తూ ప్రామిసరీ నోట్లుగా జారీ చేస్తుంది. రూపాయి కరెన్సీ అయితే మిగిలిన నోట్లు దానికి ప్రతిబింబాలు అన్నమాట. ప్రామిసరీ నోటు ద్వారా దానిపై ఎంత అంకె ఉంటే అన్ని (రూపాయి) కరెన్సీ నోట్ల విలువ చెల్లిస్తున్నట్లుగా బేరర్‌కు ఆర్.బి.ఐ హామీ ఇస్తుంది. బ్యాంకులు జారీ చేసే డి.డిలు, చెక్కులు, ప్రామిసరీ నోట్లు, ట్రెజరీ బిల్లులు, సావరిన్ బాండ్లు, బ్యాంకులు పోస్టాఫీసులు జారీ చేసే వివిధ బాండ్లు, ఫిక్సడ్ డిపాజిట్ బాండ్లు, సెక్యూరిటీలు మొదలైనవన్నీ కూడా డబ్బుకు వివిధ రూపాలే. వీటన్నిటినీ కలిపి విస్తృత అర్థంలో ద్రవ్యం అని అంటారు. డబ్బు అన్న పదాన్ని కరెన్సీని సూచించే అర్థంలో వాడుతారు. నాణేలు కూడా కరెన్సీయే. అవి ఆ విలువకు సమానమైన లోహంతో తయారు చేస్తారు. కనుక వాటి విలువ నిజమైనది. రూపాయికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించే కరెన్సీ కనుక అది లోహం కాకపోయినా తన విలువను వ్యక్తం చేస్తుంది.

పాలీమర్ నోట్లు..

నాటి రాజుల కాలం నుంచి వస్తున్న నాణేల స్థానాన్ని ఆక్రమించిన కాగితపు నోట్లను వెనక్కి నెట్టి వాటి స్థానంలోకి ప్లాస్టిక్ నోట్లు వస్తున్నాయి. 2009లో ఇటు దొంగ నోట్ల ప్రవాహానికి అడ్డుకట్ట వేయడంతోపాటు అటు కాగితపు నోట్లతో పోల్చితే నాలుగు రెట్లు ఎక్కువ కాలం మన్నేందుకు ప్లాస్టిక్ కరెన్సీనే సరైందని ఆర్‌బిఐ భావించింది. ఈ క్రమంలోనే 2009 సెప్టెంబర్‌లోనే ఆర్‌బిఐ రూ.100 కోట్ల విలువైన రూ.10 ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టేందుకు వీలుగా ఓ గ్లోబల్ సంస్థకు టెండర్ ఇచ్చింది. తర్వాత ఏం జరిగిందో గానీ ఇప్పటి వరకూ ఇవి చెలామణిలోకి మాత్రం రాలేదు. భారత్‌లో ఇలా జరిగితే ఈ పాలీమర్ నోట్లు విదేశాల్లో మాత్రం ఏనాడో చలామణిలోకి వచ్చేశాయి. న్యూజిలాండ్, పపువా న్యూగినియా, రొమేనియా, బెర్ముడా, బ్రూనై, వియత్నాం వంటి దేశాలలో ఇప్పటికే విస్తృతంగా వినియోగంలో ఉన్నాయి. సాధారణ నోట్లతో పోల్చితే ద్రవ్య మార్పిడికి అనుకూలంగా ఉంటుందనే ఆయా దేశాలు స్పష్టం చేస్తున్నాయి.

పాలీమర్ నోట్ల దశ దాటేసి ఇక డబ్బు డిజిటల్ రూపంలోకి మార్చేసే ప్లాస్టిక్ కార్డులు, కరెన్సీ ఇతర పద్ధతుల్లోకి మారే శకం రానుందని అంటున్నారు. ఇదంతా జరగాలంటే ముందుగా సాంకేతికతను సామాన్యుడికి చేర్చాలి. అంతే కానీ ప్రచారం కోసమో, ప్రయోగం కోసమో మనీతో ఆటలాడుకుంటే ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలే ప్రమాదాలుంటాయి. సామాన్యుడి బతుకుకు పూరించలేని చిల్లు పడుతుంది. ద్రవ్యం అవసరం లేని సమాజం కోసం అభ్యుదయ శక్తులు ఆలోచిస్తుంటే ఇంకా మనీ మాయలోనే పడేసే ఎన్నో ప్రయోగాలు, కార్యక్రమాలు రకరకాల రంగులు మారుతున్నాయి.. రూపాల్లోకి చేరుతున్నాయి. ✦

విశిష్ట నాణేలు

సాధారణ చెలామణి కోసం కాకుండా విభిన్నమైన సందర్భాలలో వివిధ వ్యక్తుల, సంస్థల గౌరవార్థం ఆర్.బి.ఐ. ప్రత్యేక నాణేలను ముద్రిస్తోంది. ఆర్‌బిఐ 75 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు గౌరవ సూచికంగా రూ.75 నాణాన్ని ముద్రించింది. రవీంద్రనాథ్ ఠాగూర్ 150వ జయంతి సందర్భంగా రూ.150 నాణాన్ని ముద్రించారు. తంజావూరులోని బృహదీశ్వరాలయాన్ని నిర్మించి వెయ్యేళ్లు పూర్తైనందుకు సూచికంగా వెయ్యి రూపాయల నాణాన్నీ ముద్రించారు.



వింత లోకం

నాడా కొట్టక్కర్లా..

గుర్రాలకు నాడాలకు 2000 ఏళ్ల సంబంధం. ఇనుప నాడాలే గుర్రాల పాద రక్షలుగా ఇప్పటికీ నడుస్తున్నాయి. కానీ ఇప్పుడు 'మెగాసస్ హార్స్‌రన్నర్స్' అనే కంపెనీ ప్లాస్టిక్ నాడాల్ని గుర్రాలకు అతికిస్తోంది. ఆస్ట్రియాలో గుర్రాల సంరక్షణాధికారిగా పనిచేసిన చార్లీ ఫోర్స్నర్‌ను ఓ విషయం వేదించేది. యాభై శాతం గుర్రాలకు కాలి గిట్టల, మడాల సమస్యలతో బాధపడుతున్నాయన్న విషయం అతడికి నిద్ర పట్టనివ్వలేదు. ఎందుకిలా జరుగుతుందని గమనిస్తే నాడాల వల్లేనని తేలింది. ఇక తన జీవితాన్ని వాటి సమస్యల పరిష్కారం కోసమే వెచ్చించి చివరికి 20 ఏళ్లకు పటిష్టమైన, తేలికైన ప్లాస్టిక్ నాడాలను రూపొందించాడు. వీటిని ఇనుప నాడాల్లా గిట్టలకు దిగ్గొట్టాల్సిన అవసరం లేదు. క్లిప్ చేసి బలమైన వెల్ క్రో టేప్‌తో అతికించేయొచ్చు. వీటిని మనం చెప్పుల జతలెలా మారుస్తామో అలా తీసి మార్చేయొచ్చు. నచ్చినట్టుగా వాడేయొచ్చు. దీనిలో మరో మంచి విషయమేమిటంటే... చక్కటి షాక్ అబ్జార్షన్‌ను కలిగి ఉండటం వల్ల గిట్టలపై భారం సమంగా పడి ఫ్రాక్చర్లయ్యే అవకాశాలు తక్కువట. బురద, మట్టి, రాళ్లను తేలిగ్గా శుభ్రం చేసుకోవచ్చు. వాటర్ ప్రూఫ్ కూడా. మంచి పనే చేశాడు కానీ దాన్ని మార్కెట్ స్థాయిలోకి తెచ్చేందుకు నిధుల్ని క్రౌడ్ ఫండింగ్ ద్వారా పోగేయాల్సి వస్తోంది. అంతా బాగుంటే రాబోయే జూలై కల్లా గుర్రాలు కొత్త చెప్పులేసుకుంటాయి. అప్పుడు గుర్రం వచ్చేటప్పుడు శబ్దం మరోలా వినిపిస్తుందేమో. అలవాటు పడాలి మరి.

కలకాలం పచ్చగా



పచ్చ రంగంటే కొంత మందికి చాలా ఇష్టం. మాటల్లోనూ ఇల్లు పచ్చగా కళకళలాడాలి.. జీవితం కలకాలం పచ్చగా ఉండాలని అంతా పచ్చదనాన్నే ఆశీర్వదిస్తారు. మన అక్షింతలు అక్కడ వరకు జల్లులు కురిశాయో తెలీదు కానీ న్యూయార్క్‌కు చెందిన ఎలిజబెత్ ఈటన్ రోసెంతాల్ మాత్రం తల వెంట్రుకల నుంచి కాలి వేలి గోళ్ల రంగు వరకు అంతా పచ్చగా కనిపిస్తుంది. హరిత వర్ణం దుస్తుల్నే వేసుకుంటుంది. చెవి దిద్దులు, కళ్లద్దాల వరకు అంతా పచ్చరంగే. అందుకే ఆమెను 'గ్రీన్ లేడీ ఆఫ్ కారొల్ గార్డెన్స్' అని పిలుస్తుంటారు స్థానికులు. చిత్రంగా ఉండే చోటు పేరు కూడా పచ్చ తోటలదే. ఈటన్‌కు ఓ ప్రత్యేక అభిరుచి ఉండేది. ఒకే రకం ఆహార్యాన్ని తన ఆహార్యంగా టీనేజీ నుంచే ఎంచుకోవడం మొదలుపెట్టింది. అప్పట్లో 1930 నాటి క్రేజీ ఫ్యాషన్ అయిన ప్రింట్ డ్రస్సుల్నే వేసుకునేది. ఆ తర్వాత ఒకే రంగు బట్టల్ని రోజుల తరబడి వేసుకునేది. అలా వెండి, గులాబీ, ముదురు ఎరుపు-నీలం, నీలం ఇలా చివరకు పచ్చటి ఆకు రంగుకు మారింది. మోస్ట్ పాజిటివ్ రంగు అయిన ఆ పత్ర హరితాన్ని 20 ఏళ్లుగా ధరిస్తోంది. ఆ రంగు వల్ల తనకు చాలా సంతోషం కలుగుతోందని దాన్ని ఒంటి మీద నుంచి ఇంటి మీదకూ పాకించేసింది. ఇంట్లో చాలా వస్తువులు.. అంటే పటాలు, పూలకుండీలు, పుస్తకాల అరలు ఇలా ప్రతి దాన్ని కూడా పచ్చ కోటింగ్ వేయించేసింది. ఇప్పుడు ఈటన్‌కు 75 ఏళ్లు.. పచ్చ గౌను వేసుకోకుంటే నిద్ర పట్టని ఈ బామ్మ పది కాలాలు పచ్చగా బతికేయాలని హరిత మిత్రులు కోరుకుంటున్నారు. ఇలా రంగేసుకుని బతికేసే గులాబీ బాల, ఎరుపు-తెలుపు బాబులు కూడా ఉన్నారండి.

ఈ పెద్దోళ్లున్నారే..!

ఎదగడానికెందుకురా.. తొందరా... ముందర బతుకంతా చిందర వందర... అని ఓ సినీ కవి పెద్దోళ్లయ్యే కష్టాన్ని పిల్లల ఎదర పాడేశాడు. వయసొచ్చింది కానీ బుద్ధి పెరగలేదనే మాటలు ఈ మధ్య బాగా బాగా వినిపించేస్తున్నాయి చాలా ఇళ్లలో. ఇది అమెరికాలోను ఎక్కువయ్యింది. కారణం 1980-95ల మధ్య పుట్టిన బ్యాచ్‌కి పెద్దరికం ఎలా వెలగబెట్టాలో, చంటోళ్లలా ఎలా ప్రవర్తించకూడదో తెలీక బాగా తికమక పడుతున్నారట. ఈ ప్రత్యేక తరం అట్టా తయారవ్వడానికి పాఠ్యపుస్తకాల్లో ఎథిక్స్ పాఠం ఎగిరిపోవడం, నలుగురితో కలసి ఆడుకుని పాడుకుని హాయిగా కబుర్లు చెప్పుకునే ప్రత్యేక తరగతులు గతి లేకుండాపోవడం ఓ కారణం. పోటీ ప్రపంచం వగైరా వగైరా కారణాలనేకం. వాటన్నింటి ప్రస్తావన ఇప్పుడెందుకులెండి కానీ ఇలా పెద్దయిపోయిన బుడ్డోరికి ఓ స్కూల్ పెట్టేశారు పోర్ట్‌ల్యాండ్‌లో. 'అడల్టింగ్ స్కూల్' అని పిలిచే ఇక్కడ పాఠాలు చెప్పేది ఎలా మానసిక పరిణతి చెందాలి, సామాజికంగా ఎలా తయారవ్వాలి అని. వంట పని దగ్గర నుంచి పక్క ఉద్యోగిని పలకరించే విషయాల వరకు ఏ విషయంలో బుర్ర గోక్కుంటున్నా ఇక్కడి పెద్ద మాస్టార్లు తర్ఫీదిచ్చేస్తారు. సైకోథెరపిస్ట్ అయిన రేచెల్ వీన్‌స్టీన్ ఈ ఆలోచన చేసింది. తన వద్ద చికిత్సకు వచ్చే చాలా మంది మానసిక సమస్యలన్నీ కూడా ప్రౌఢ జీవన విధానాలవేనట. చాలా విలువైన జీవిత పాఠాలు, సాంఘిక పద్ధతుల్ని చెప్పాల్సిన మరీ పెద్దోళ్లను వయసు అయిపోయిందని పక్కకు పెట్టేయడంతో రాబోయే ప్రత్యేక తరాలకు పెద్దరికాన్ని ఎలా నిలబెట్టుకోవాలనే విషయంపై కచ్చితంగా బోధనాశాల ఉండాలని రేచెల్ నిశ్చయించుకుంది. మరికొందరు సార్‌వారిని కూడా సేకరించి విజయవంతంగా పెద్దోళ్లను పెద్ద చేస్తోంది. మరో మాట... 'అడల్టింగ్' అనే మాటను 2015 'వరల్డ్ ఆఫ్ ది ఇయర్'గా అమెరికన్ భాషా సమితి ఎంపిక చేసింది. సరే కదా అని వింటుంటే మరి చిన్నపిల్లాలలా కనిపిస్తోంది వీళ్ల తీరు.





మీకు ఎన్ని ఫోను నెంబర్లు గుర్తుంటాయి..? పోనీ ఇప్పటికిప్పుడు ఓ 20 పదాలు వేగంగా చెబితే ఎన్ని తిరిగి చెప్పగలుగుతారు..? మీ జ్ఞాపక శక్తిని మీరోసారి చెక్ చేసుకునే ముందు డొమినిక్ ఓ'బ్రీన్ గురించి కాస్త తెలుసుకోండి. ఎందుకంటే ప్రపంచ ఉత్తమ జ్ఞాపకశక్తిశాలి అతడు. అదేనండి మెమొరీలో మనోడే టాప్. పదేళ్లలో 8 సార్లు వరల్డ్ మెమొరీ చాంపియన్‌షిప్‌ను గెలుచుకుని అందర్నీ అవాక్కయ్యేలా చేస్తున్నాడు. ఇంత మెమొరీ పవరున్న డొమినిక్‌ది ఓ విజేత కథ. అంతకు ముందు పరాజితుడి వ్యథ.

నడిచే మెమొరీ

డొమినిక్‌కు బాగా చిన్నప్పుడు తలకు దెబ్బ తగిలింది. అందువల్లో కాదో సరిగ్గా తెలీదు కానీ తరగతి పాఠాల మీద అంత ఆసక్తి ఉండేది కాదు. ఏ విషయం మీద ధ్యాస కుదిరేది కాదు. టీచర్ చెప్పేది అస్సలు బుర్రకెక్కేది కాదు. డొమినిక్ అక్షరాల్ని వెనక్కు రాసే వాడు. 'అటెన్షన్ డెఫిషిట్ డిజార్డర్' (ఏడీడీ) అనే మనోవికాస సమస్యతో సతమతమయ్యేవాడు. అలాంటి ఓ సమస్య ఉందనే విషయం 1960లో ఇంకా తెలీదు. మరో సమస్య డిస్లెక్సియా వల్ల సరిగా అక్షరాలను, చిహ్నాలను నేర్చుకోలేకపోయేవాడు. అలా పాఠశాల జీవితం ఫెయిలైంది. రైలు గుద్దుకోవడం వల్ల అంతెత్తున ఎగిరి పట్టాల మీద పడితే పక్కకు ఈడ్చుకొచ్చిన దుర్ఘటన నుంచి ప్రాణాలతో బయటపడిన డొమినిక్‌కు ఆ మధ్య చాలా రోజులు ఉండిపోయింది. ఇక ఎప్పటికి కొడుకు మానసిక సమస్యలతో బాధపడుతూనే ఉంటాడేమో. నార్మల్‌గా ఉండడేమో అనే తల్లిదండ్రుల వ్యథను తనని తినేసేది. తనను చూసి తల్లిదండ్రులు గొప్పగా అనుకునేలా ఏం చేయాలా అనే ఓ కుర్రాడి అస్థిత్వ కథలో ఓ రోజు అనుకోని మలుపు తిరిగింది. మెమొరీ దూరంగా ఎక్కడెక్కడో అవకాశాల్ని వెతుకుతూ బుర్ర పాడుచేసుకుంటున్న డొమినిక్ 1987లో ఓ రోజు అనుకోకుండా ఓ టీవీ షో చూశాడు. ఓ జ్ఞాపకవేత్త (నిమానిస్ట్) ఓ పేక ముక్కల దొంతరను తప్పు లేకుండా వరస క్రమం చెప్పే ప్రదర్శననిచ్చాడు. డొమినిక్‌కు అది అద్భుతం అనిపించింది. దాని మ్యాజిక్ ప్రభావం బాగా పడింది. తాను కూడా ఆ ట్రిక్ నేర్చుకుని తన మెమొరీకి చాలెంజ్ విసరాలనుకున్నాడు. అప్పటికి అతడి వయస్సు సరిగ్గా 30 ఏళ్లు. ధ్యాస కుదుర్చుకుని కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ పేక ముక్కల మెమొరీ ఆటపై కొన్ని వారాల్లోనే పట్టు సాధించాడు. అదే సాధన మూడు నెలల్లో రికార్డు వేగాన్నిచ్చింది. ఏడాది తిరిగే సరికల్లా గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో ఆరు డెక్‌ల పేక ముక్కల వరసను గుర్తుపెట్టుకున్న వ్యక్తిగా స్థానం సంపాదించి తల్లిదండ్రుల్ని ఆశ్చర్యపరిచాడు. ఆనందపరిచాడు. చివరకు తన బలహీనతను గెలిచాడు. తన కొడుకు పేరుతో తమను పరిచయం చేసుకుని ఆనందించిన అద్భుత క్షణాల్ని అందించాడు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డును ఏర్పాటు సంస్థాపకుల్లో ఒకరైన నోరిస్ మెక్‌వైర్టర్ మనిషి లిమిట్ అదేనని తెగ పొగిడేశాడు డొమినిక్ ప్రతిభ చూసి. కానీ ఆ లిమిట్‌ను దాటేసి డొమినిక్ ఇప్పటి రికార్డు 54 ముక్కలకు చేరుకుంది. మెమొరీకి లిమిట్ లేదనేది డొమినిక్ మాట. ఆ విజయాలు కేసినోల్ని కూడా గడగడలాడించడంతో యూకే, లాస్ వెగాస్ ఇతర దేశాల జూద కేంద్రాలన్ని డొమినిక్ ప్రవేశాన్ని అనధికారికంగానే నిషేధించాయి.

జ్ఞాపకం ఓ యాత్రే...!

ఇదంతా సాధించేందుకు తన ప్రయోగించిన ట్రిక్ సృజనాత్మకంగా ఆలోచించడం. అంకెలను, అక్షరాలను, వస్తువులను, పేర్లను ఇలా ఎన్నింటినో క్రియేటివ్ కోడింగ్‌తో బుర్రలో నిక్షిప్తం చేసుకోవడం అలవాటు చేసుకున్నాడు. 1994లో తాను రాసిన పుస్తకంలో దాని గురించి వివరాలు అందించాడు. ఈ టెక్నిక్ 2000 ఏళ్ల క్రితమే గ్రీకులు అభివృద్ధి చేశారనే విషయం... తాను సొంతంగా రూపొందించుకున్న చాలా రోజుల తర్వాత డొమినిక్‌కు తెలిస్తే ఆశ్చర్యపోయాడు. వస్తువులు, విషయాలు వేటినైనా ఓ యాత్రలా గుర్తుంచుకుంటాడు. ఉదాహరణకు మనుషుల పేర్లో, వస్తువుల పేర్ల వరసనో చెప్పమంటే... తానో రైలు యాత్ర చేస్తున్నట్టు ఊహించుకుంటాడు. మొదట టామ్ తన పక్కన కూర్చున్నట్టు, కోర్ట్నీ పేపర్‌ను అడిగినట్టు, ఎవరో బ్యాగ్‌లోంచి ల్యాప్‌టాప్ తీసినట్టు, చివరిగా దిగిన వ్యక్తి ఎర్ర బ్రీఫ్ కేస్ తీసినట్టు ఇలా ఓ జ్ఞాపకాల యాత్రను చేసేస్తాడు. అంతే అదంతా ఓ కథలా గుర్తుండిపోతుంది. చూడ్డానికి చాలా తేలిగ్గా అనిపించే ఈ టెక్నిక్‌ను చాలా అభ్యాసన, సాధన చేయాలి. మెమొరీ ప్రపంచ విజేతలు కావాలంటే ఓ గంటలో సాధ్యమైనన్ని ఎక్కువ వస్తువులను గుర్తుంచుకోవడం సాధన చేస్తుండాలనేది డొమినిక్ సూచన. ప్రస్తుత ప్రపంచ రికార్డు 3000 అంకెల వరస. గంటకు 120 పేర్లు, పావుగంటకు 15 ముఖాల్ని గుర్తుంచుకోగలగడం సాధన చేస్తుండాలట. మానసిక వికాస లోపమున్న పిల్లాడి నుంచి నడిచే జ్ఞాపకశక్తిగా పిలిచేలా బలహీనతతో తీవ్ర పోరాటం చేశాడీ విజేత.

-ఏజే

సందర్భం

(డిసెంబర్ 15 అంతర్జాతీయ తేనీటి దినోత్సవం సందర్భంగా..)

టీ ఆనవాళ్లు మొదట లభించింది చైనాలోనే. క్రీ.శ, 3వ శతాబ్దంలో చాంగ్ రాజవంశుల కాలంలో నైరుతి చైనాలో తేయాకును ఒక ఔషధ పానీయంగా తీసుకునేవారు. రుచిలో చేదుగా ఉండే ఆ పానీయం పేరు 'టు'. అయితే ట్యాంగ్ వంశస్తుల ద్వారా 'టీ' అనే పదం చైనాలో వాడుకలోకి వచ్చినా చైనాలో టీకి మరికొన్ని పురాతన పేర్లున్నాయి. మ్యాండరిన్‌లో 'చా' అని పిలిస్తే, వు ప్రాంత చైనీయులు 'జొ', లేదా 'డిజొ' అని పిలుస్తారు. మిన్ ప్రాంతీయులు 'టా', 'టె' పదాలతో సంబోధిస్తారు. పోర్చుగీస్ మత గురువులు, వ్యాపారుల ద్వారా 16వ శతాబ్దం నాటికి చైనాలో తేయాకు ఒక వాణిజ్య పంటగా మారిపోయింది. చైనా నుండి 17వ శతాబ్దంనాటికి బ్రిటన్‌కు పరిచయమైన టీ అక్కడ అత్యంత ప్రజాదరణని పొందింది. 12వ శతాబ్దంలో భారత్‌లోని షింగ్‌పొ, కమ్‌టి తెగల్లో టీ వాడుకలో ఉన్నట్లు కొన్ని కథనాలు ఉన్నాయి. తేయాకు సాగు 17వ శతాబ్దం చివరిలో డచ్, ఈస్ట్ ఇండియా కంపెనీ ద్వారా భారత్‌కు పరిచయమైంది. భారత్ నుండి యూరప్‌కు తేయాకు ఎగుమతికి అంగీకరించిన వారికి మాత్రమే అస్సాం ప్రాంతంలో కొంత భూమిని కేటాయించడంతోపాటు టీ విత్తనాలు, సాగు పరిచయంచేసేవారు.. తర్వాత సిక్కిమ్, డార్జెలింగ్, అస్సామ్ ప్రాంతాలకి తేయాకు సాగు విస్తరించింది. 1867లో సిలోన్ (ఇప్పటి శ్రీలంక)లో టీ సాగు మొదలైంది. ఈ తోటల్లో పనిచేసేందుకు తమిళుల్ని ఎక్కువగా తీసుకెళ్లారు.

రుచులెన్నో

సాధారణంగా టీకి ఉపయోగించే ఆకులు కెమిల్లియా సినెన్సిస్ అనే మొక్కకి చెందినవి. ఆసియా ఖండపు స్థానికతను కలిగిన ఈ మొక్కలని నేడు ప్రపంచవ్యాప్తంగా ఉష్ణ, ఉపఉష్ణమండలాల్లో దాదాపు 3000 రకాలను సాగుచేస్తున్నారు. అనేక రకాల టీ రుచులు అందుబాటులోకొచ్చాయి.
టీ పొడి రూపంలో కాకుండా నేరుగా ఆకులని మరిగించి తయారుచేసే టీ మరింత సువాసన, రుచి, చిక్కదనాన్ని కలిగుంటుంది. ప్రస్తుతం వేలాది తేయాకు రకాలను సాగుచేస్తున్నా బ్లాక్ టీ, డార్క్ టీ, గ్రీన్‌టీ, వైట్ టీ, వూలాంగ్ టీ, పూయెర్ ప్రపంచవ్యాప్తంగా పేరొందిన టీ రకాలు.

పాలొద్దు.. బ్లాకే ముద్దు

ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది ఇష్టపడేది బ్లాక్ టీనే. కానీ మన దేశంలో పాలతో కలపి చేసే టీనే ఎక్కువ ఇష్టపడతారు. ఈ రుచిని అంటించింది బ్రిటిష్ వారు. వారికి కాస్త చేదుగా అనిపించే బ్లాక్ టీ లేదా రా టీ కన్నా పాల పరిమళం కలిసినదే నచ్చిందేమో. ఈ ప్రపంచానికి బ్లాక్ టీ రుచి చూపించింది చైనావాసులనే చెప్పాలి. 'ఫ్యుజియన్ ల్యాప్ శాంగ్ సోచింగ్', 'ఫ్యుజియాన్ మిన్‌హాంగ్', 'అన్‌హుయ్ కీమున్', 'యున్నాన్ దియాన్హ్వాంగ్', 'గ్వాంగ్‌డాంగ్ ఇంగ్టెన్ సిచువాన్ మోబియన్', 'గుంగ్ ఫూ అక్కడ పేరొందిన బ్లాక్ టీ రకాలు. చైనాలో అత్యంత ప్రసిద్ధి పొందిన బ్లాక్ టీ రకం కీమున్. డార్జెలింగ్, అస్సామ్, సిలోన్, కీమున్ బ్లాక్ టీ ఉత్పాదనలో చైనా తర్వాతి స్థానాన్ని దక్కించుకున్నాయి. ఇంగ్లాండ్‌లో తొలినాళ్లలో అత్యంత అధిక ధర పలకడంతో ఒక వ్యక్తి సంపద, స్థితికి సూచిగా నిలిచింది బ్లాక్ టీ. బ్రిటిషోళ్లు తప్ప మిగతా పాశ్చాత్య దేశాల్లో చిక్కటి బ్లాక్ టీనే తీసుకుంటారు. భారత్‌లో బ్లాక్ టీ ఆకులతోపాటు మరికొన్ని సుగంధ ద్రవ్యాలను జత చేసి మసాలా టీ చేస్తారు.

పచ్చగా తాగేస్తున్నారు

యూరప్ ఖండంతో పాటు జపాన్, ఇండోనేషియా, ఉత్తర ఆఫ్రికా, మధ్య ఆసియాలో గ్రీన్ టీని ఎక్కువగా మరిగించకుండా చిక్కగా తీసుకుంటారు. రుచిలో చేదుగా ఉన్నా ఆరోగ్య పరమైన విలువలు కలిగుండటంతో గ్రీన్ టీని ఎక్కువ మంది ఇష్టపడుతుంటారు. మొరాకోలో ఇదో ఆరోగ్య సూత్రం. ఇది అంతటా పాకేసి ఇప్పుడు గ్రీన్ టీ బ్యాగ్‌లు వేడి నీటిలో ముంచుతూ మాట్లాడే ఆఫీసు దృశ్యాలెన్నో మన దేశంలోను కనిపిస్తున్నాయి.

'తే'పూల సువాసన

తేయాకులని ఒక పువ్వు ఆకారంలో అమ
ఎండబెడతారు. ఘుమఘుమలాడే సువా
ప్రాసెస్ చేసే ఈ టీ రకం కూడా ప్రాచు
మూడు సార్లు తిరగ మరగబెట్టే వూలాం
దృశ్యాల్ని హాలీవుడ్, చైనీస్ మార్షల్ ఆర్ట్స్
చూసుంటాం. దీన్ని డికాక్షన్ రూపంలో
తీసుకుంటారు. చైనా, తైవాన్ ప్రాంతాల్లో
సాగుచేయబడుతున్న ఈ రకం బ్రిటన్‌లో
ఉంది. కోల్డ్ బ్రూ, సన్ టీలలా శీతల పా
తీసుకుంటారు.

టీ కల్చర్

తేనీటి సంస్కృతి అంటే వ
వేడి వేడి తేనీటిని ఓ సిప్పేస్తూ చిన్న చి
పెద్ద వ్యవహారాల్ని మాట్లాడేసుకోవడం
విందులకు పిలిచి మర్యాదలు పంచేయడ
ఇది చూడాలంటే సహోద్యోగిని చాయ్
పిలిచికెళితే సరి. టీ కల్చర్ అలవాటైపోత
స్థాయిని దాటేసి ఘనంగా వేడుకల్ని చేసే
దేశాల్లో. తేనీటిని సేవించే పద్ధతుల్లోనూ,
అందించడంలోనూ ఒక్కో చోట ఒక్కో వై
ఒక్కో ప్రత్యేక తేనీటి సంస్కృతి ఒక్కో దేశ
మారిపోయే స్పెషల్ టీ సంగతులెన్నో.

రుచులెన్నో

బ్రిటన్ సంస్కృతి లో భాగ
అతిథులు వచ్చిన వెంటనే వేడివేడిగా అ
గృహాలతోపాటు పనిప్రదేశాల్లో టీ తాగే

తేనీటి రంగూ రుచి

రంగు, రుచి, చిక్కదనం ఈ మూడు పదాలు వినపడగానే మనకు టక్కున గుర్తొచ్చే పదం టీ. పేదా గొప్ప తారతమ్యం లేకుండా చాలామంది రోజుని మొదలెట్టేది ఓ చాయ్ కొట్టే. గడగడ లాడించే చలిలో ఒక్క కప్పు చాయ్ తాగితే చాలు ఆ కిక్కే వేరనిపిస్తుంది. మనదేశంతో పాటు వివిధ దేశ సంస్కృతుల్లో భాగమవుతూ ఎంతోమంది అభిమానుల్ని పోగేసుకున్న చాయ్ విశేషాలేంటో తెలుసుకోవాలంటే మీరూ తేనీటి ప్రపంచాన్ని రుచి చూడాల్సిందే.

ర్చి వాటిని
సనలు వెదజల్లేలా
ర్యం పొందింది. రెండు
్ తేనీటి తయారీ
సినిమాల్లో
హంచాగా
ఎక్కువగా
ను ఎక్కువ వాడకంలో
యాలుగాను తేనీరుని

ం లేదండి చక్కగా
కబుర్ల నుంచి పెద్ద
పద్ధతి. లేదా తేనీటి
మరో సంప్రదాయం.
గుదాం రా అని
ంది. టీ కొట్టు ముఠాల
స్తారు జపాన్, చైనా
అతిథులకి
ధ్యం ఉట్టిపడుతుంది.
నిది. ఇక గల్లీ గల్లీకి

న ఈ పానీయాన్ని
దిస్తారు.
లవాటుతోపాటు

మధ్యాహ్న సమయంలో టీని కేక్‌లతో కలిపి తీసుకుంటారు. ఇంగ్లాండ్‌లోని టీ కేఫ్‌లలో టీ పాత్రతోపాటు బ్రెడ్, క్రీమ్, జామ్‌లను ఉంచి సర్వ్ చేస్తుంటారు. కొన్ని ప్రాంతాల్లో సాయంత్ర సమయాల్లో ఆహారానికి బదులుగా తీసుకునే టీని ఈవెనింగ్ మీల్ అని పిలుస్తారు. టీ ఔత్సాహికుల కోసం ప్రత్యేక టీ రూమ్స్, కేఫ్స్ కూడా అందుబాటులో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద టీ వినియోగదారులున్న దేశంగా గుర్తింపు తెచ్చుకున్న ఐర్లాండ్‌లో బ్రిటన్ టీ కంటే ఎక్కువ చిక్కగా, ఘాటుగా ఉండే తేనీటిని ఐర్లాండ్ వాసులు రోజుకు నాలుగైదు సార్లు తీసుకుంటారు. అంతకంటే ఎక్కువ సార్లు సేవించే టీ అభిమానులూ లేకపోలేదు.

టర్కీనే టీ డ్రంకర్డ్

మధ్య ప్రాచ్య దేశాల్లో కూడా టీని ఎక్కువగా వినియోగిస్తారు. సామాజిక సమావేశాల్లో భాగంగా టీ అరబ్బుల సాంప్రదాయ పానీయంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక టీ మార్కెట్‌ని కలిగిన దేశం టర్కీలో బ్లాక్ టీ ఎక్కువ జనాదరణ పొందింది. రష్యాలోను 82 శాతం మందికి అత్యంత ప్రియమైన పానీయం. పాకిస్తాన్‌లో ఎక్కువ ప్రాచుర్యాన్ని పొందిన బ్లాక్ టీ, గ్రీన్ టీలను వారు సబ్జ్, కహ్వా చాయ్‌గా పిలుస్తారు. టీ ఉత్పత్తిలో రెండో స్థానాన్ని దక్కించుకున్న భారత్‌లో టీ ప్రాముఖ్యం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. సామాన్య మధ్య తరగతి కుటుంబాల్లో టీ ఒక పానీయంగానే కాక ఎంతో మంది జీవనోపాధికి మార్గమైంది. మట్టి కప్పుల్లో టీని సేవించే సాంప్రదాయం నుండి స్టార్ హోటళ్లలోనూ చాయ్‌ని ఒక్కసారి రుచిచూడని వారుండరంటే అతిశయోక్తి కాదేమో.

– అద్దేపల్లి శర్వాణి

వరిచేను కళ్లమ్-వరికుప్పలు

కవిత్వమ్

నా పల్లె దోసిళ్లలో
కప్పుకున్న దుప్పటి
ఈ శీతాకాలం
మరి బండిలా
ఊగిన పంటచేను
మడిలో చేపలపై
నడిసిన కొంగల చూపు
ఉరకలేసే ఎడ్ల బండి వెంట
నేను రంకెలేస్తున్నాను
ఊబి మడిలోంచి కాలు
బురదలా లేచింది
చెట్లను తరుముతూ
పొలాలను నలుపుతూ
కళ్లాపు అలిన లోగిళ్లలో
వరి కళ్లమ్ చేరాను
వరి కుప్పలు కొద్దికొద్దిగా
మాటాడుతున్నాయి
గాలి పటాలు కళ్లు తిప్పుతున్నాయి
గాలిపోతులు మెరిసి కెరటాలవుతున్నాయి
పొల్లులుపోయి
ధాన్యం రాశులు
ముసిముసిగా నవ్వుతున్నాయి
కళ్లల్లో కాంతులు పక్షుల్లా వాలుతున్నాయి
పిచ్చుకలు నాలో గంతులేస్తున్నాయి
గాదెలో ధాన్యం
కష్టం పువ్వులై విరుస్తున్నట్లు
కళ్లల్లో సంక్రాతి అనుభూతులు
విచ్చుకున్నాయి
వాలే ఆకాశం కింద
వరి చేను కళ్లమ్ వరి కుప్పలు
నా వొడిలో
అలా రెపరెపలాడుతూ
సాయంకాలపు గాల్లో
నన్ను మెత్త మెత్తగా ముంచుతున్నాయి

గవిడి శ్రీనివాస్
08722784768

అమెరికా అబ్బాయి



నాట్లు వేసి వేసి అమ్మ నానినవేళ్లు
మొలకెత్తి మారాకు వేశాయి
కలుపు పీకిపీకి వేళ్లు మొద్దుల్లా మారాయి
పండిన పంట కోసికోసి
వేళ్లు గాయాలై పుండ్లుగా మారాయి
కూడ బెట్టిన కూలి డబ్బులు
పడమటింటి దొంతి కుండల్లో దాగాయి!
మేడిపట్టిన నాన్నచేతులు నల్లరేగడి దున్నిదున్ని
మణి కట్టునొప్పికి పసరుకట్టు వేసుకున్నాయి
చెంగొరసులు తీసి తీసి నొప్పి పట్టిన గూళ్లు
మూన్నాళ్లు మంచంలో మూల్గిలేచాయి
పనమోపులు మోసి మోసి బెణికిన మెడ
నాటు వైద్యంతో మాటుపడింది
కుప్ప నూర్పిడి చేసి చేసి శ్వాసకోశం ధూళి అంటి
ఊపిరాడక రోజంతా అర్ధాంగి సేవలు
కడుపుకట్టి కూడేసిన పైసలు
చుట్టించి గరిసెలో గుట్టుగా పిగిలాయి!
అమ్మానాన్నల కష్టార్జితం
అబ్బాయిని అమెరికాకు సాగనంపింది
అమ్మ గుండె అదుపుతప్పి
అందరు వైద్యులు అత్యవసరంగా
ఆపరేషను అంటున్నారు
ఆదుకోమంటూ కొడుకుతో నాన్న మాట!
"ఆగాలి ఆగాలి మరికొంత కాలం
డాలరుతో రూపాయి మారకం
మరీ మరీ తగ్గుముఖం పట్టింది"
అబ్బాయి పట్టీపట్టని జవాబు!
నాన్న లేవటానికి
ఆయన చేతులే కాళ్లయ్యాయి
ఆ బాధను చూళ్లేక నా కళ్లు
నిండు చెరువులయ్యాయి
నాన్నను చూసిపో నాన్నా
కొడుకుతో అమ్మమాట!
"డిసెంబరు జనవరిలో
క్రిస్‌మస్ సంక్రాంతుల వొత్తిడి
విమానటిక్కెట్టు ధర
ఆకాశాన్ని అంటుతుంది
మరో ఆరు నెలలు ఆగితే
మామూలు ధర కొస్తుంది"
అబ్బాయి అంటీ అంటని జవాబు!

-అడిగోపుల వెంకటరత్నమ్
9848252946

చలి చలిగా..

● సాధారణంగా సగటున ప్రతి 12 సెం.మీ మంచుకు 1 సెం.మీ. నీరే ఉంటుంది. మిగతాదంతా గాలిలోని దుమ్ము ధూళి పోగై ఏర్పడుతుంది. అసలు మంచు కురిసేది దుమ్ము, ధూళి నీటి వల్ల గడ్డకట్టే.

● అస్సలు ఎండను తట్టుకోలేరు.. చలికి తగ్గట్టుగా పరిణామం చెందారనుకునే శీతల దేశాల ప్రజలు ఉదాహరణకు అమెరికన్‌లు వేసవిలో ఎండ తీవ్రత కంటే చలికి రెట్టింపు శాతం చనిపోతుంటారు.

● మంచు బిందువులు అనేక క్రిస్టల్ ఆకారాలలో పడతాయి. నక్షత్ర, ఆకారంలో ఉంటాయి. వాటికి ఆరు పార్శ్వాలుంటాయి. ఏది మరో దానిని పోలి ఉండదు.

● శీతాకాలం అనే పదం జర్మనిక్ భాష 'వింటార్' నుండి ఉద్భవించింది.
వింటార్ అంటే తడి లేదా నీరు అని అర్థం. ఇది ఒక ఆర్ద్ర కాలాన్ని సూచిస్తుంది.

● ఆర్కిటిక్ ప్రాంతంలోని టండ్రాలో నివసించే జంతువులు ఎన్నో వారాలు పూర్తిగా చీకటిలో గడుపుతాయి. అయినా వాటి దృష్టి సమస్యలు ఎక్కువ కాకపోడానికి కారణం వాటి కళ్లలోని రెటీనా వెనుక వైపు ఉండే 'టపెటమ్ లుసిడమ్' ఎండాకాలంలో బంగారు రంగులోకి, శీతాకాలంలో నీలం రంగులోకి మారుతుంటాయి.

● యూకే 1740 నుంచే అత్యంత శీతలంగా ఉంది. 1963లోని శీతాకాలం ఎక్కువ చల్లదనం ఉన్నట్లు రికార్డయింది. సముద్ర తీరం చుట్టూ మైనస్ 20 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలో మంచు గడ్డ కట్టింది. డిసెంబర్ 29, 30 తేదీలలో కురిసిన మంచు తుఫాను నుంచి మంచు బిందువులతో 6 మీటర్ల లోతుతో యూకే అంతటా అలుముకుంది.

● ఆంగ్లో సాక్సన్ సంస్కృతిలో మనుషుల వయస్సులను శీతాకాలాలను బట్టి నిర్ణయిస్తారు. ఒక వ్యక్తి జీవితంలో 4 శీతాకాలాలు జరిగితే తన వయసు 4 శీతాకాలాలంటారు.

● 1998-99 సంవత్సరంలోని శీతాకాలంలో వాషింగ్టన్ రాష్ట్రంలో మౌంట్ బేకర్ స్కీ ప్రాంతంలో పడిన 1140 అంగుళాల హిమపాతం రికార్డుకెక్కింది.

● ఉత్తర భారతదేశంలో ఉష్ణోగ్రత 10 నుంచి 15 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుంది. అదే దక్షిణ భారత దేశంలోనైతే 20 నుండి 25 డిగ్రీల సెల్సియస్ మధ్య మారుతూ ఉంటుంది.

● మన దేశంలో చాలా ప్రాంతాలలో రాత్రి పూట పొగమంచు నుండి మంచు బిందువులు పడుతుంటాయి.

● చలి కాలంలో కొన్ని జంతువులు క్రియాశూన్యంగా ఉంటాయి. దీన్ని శీతాకాల సుప్తావస్థ అంటారు.. ఆ సమయంలో జీవక్రియలు మందగించి ఆహారం, నీరు ఇతరాలు అందకున్నా జీవి మనుగడ సాగించే ఏర్పాటది. ఎందుకంటే మంచుకు, చలికి ఆహార లభ్యత, మనుగడ చాలా కష్టం.

తెలుసా

● చలి సూర్యుడి చుట్టూ భూమి తిరిగే కక్ష్యలో భూమికి, సూర్యుడికి దూరం పెరగడంతో చలికాలం మొదలవుతుంది.

● సాధారణ తుఫానులు, ఇసుక, ధూళి తుఫానుల్లానే మంచు తుఫానులు ఉంటాయి.

● భూమిపై అత్యంత శీతలంగా అంటార్కిటికా ధ్రువ పీఠభూమి ఉంటుంది.

● రష్యాలో శీతాకాలంలో చలి చాలా తీవ్రంగా ఉంటుంది. చలి బారి నుండి రక్షించుకోడానికి యుద్ధం సమయంలో ఏర్పాట్లలా పరిస్థితి కనిపిస్తుంది.

● 1974లో రష్యాలోని సైబీరియాలో మైనస్ 96 డిగ్రీల ఫారన్‌హీట్ చలి నమోదు కావడంతో ప్రపంచంలోనే అత్యంత శీతల ప్రాంతంగా గుర్తింపు పొందింది. కెనడా, మంగోలియా, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్ టాప్-5లో ఉన్నాయి.

● చలి జంతువుల జీవన విధానాల్లో అనేక మార్పులు జరుగుతాయి. కొన్ని వలసలు పోవటం, నిద్రలోనే ఉండటం, ఏ పని చేయకుండా సోమరిగా ఉండటం, ఆహారాన్ని నిల్వ చేసుకోవడం, చలికి తట్టుకునేలా మందంగా వెంట్రుకలు పెంచుకోవడం వంటివి.

● రష్యాలో ప్రతి శీతాకాలంలో మంచు తాకిడికి లక్షా 16 వేల మందికి దెబ్బలు తగలడం, సుమారు 1300ల మంది చనిపోవటం జరుగుతుంది.

● శీతాకాలంలో పుష్పించే అతి తక్కువ జాతి మొక్కలలో చైనీస్ ప్లమ్ ఒకటి. ఇది చైనీస్ కళలకు, రచనలకు అత్యంత ప్రియమైనది. దీనిని శాశ్వతమైన జీవితం, అందం, పట్టుదల, స్వచ్ఛమైన మనసుకు గుర్తుగా పరిగణిస్తారు.



గాలం

-దాసరి శివకుమారి
9491962638

తెల్లవారురుఝాము మూడున్నర గంటలైంది. ఇంటి ముందు సన్నగా మోగిన ఆటోహారను. ఆ శబ్దానికి తలుపు తీసుకుని సూర్యనారాయణ పిల్లిలాగా బయటకు వచ్చి వెలుపలి నుంచే తలుపును లాక్ చేశాడు. తాళం చెవిని జేబులో వేసుకుంటూ పర్స్ వున్నదో లేదో అని ఒకసారి చూసుకున్నాడు. అప్పటికే ఆటోలో మరో ముగ్గురు వున్నారు. నలుగుర్నీ తీసుకుని ఆటో ఊరు దాటి చేల మొగదాల వున్న రామయ్య గారి చేపల ఫారమ్ రోడ్డు పట్టింది. చేపల ఫారమ్ లోపలికి వెళ్లడానికి రోడ్డు వేశారు. రోడ్డు మీద లైట్లు కూడా వెలుగుతున్నాయి. రోడ్డు దాటి లోపలికెళితే పొలంలోనే చదును చేసి మెరక వేసి కట్టిన ఒక మోస్తరు బిల్డింగ్ వున్నది. బిల్డింగ్ ఒక వరండా, లోపల రెండు గదులతో ఉన్నది. ఒక గది నిండా చేపల మేత నిండిన గోతాలు కనబడుతున్నాయి. రెండో గది ఖాళీగా వున్నది. ఆ గదిలో అప్పటికే కొందరు కూర్చుని వున్నారు. ఆటోలో వచ్చిన నలుగురూ వాళ్లతో కలిసి రెండు బ్యాచ్‌లుగా మారారు.

పేకముక్కల్ని కలుపుతూ వెంకటరత్నం అంటున్నాడు. "ఈ సోటు బాగుంది. నిశ్శబ్దంగా వుంది. ఎవడి కన్నూ తొందరగా ఇటేపు పడదు."

"అవును మరి. రాఘవేంద్ర మనలాంటి వాళ్లను అప్పుడప్పుడూ ఇక్కడికి తీసుకొస్తూ వుంటాడు. రామయ్య గారితో ఆయనకు బాగా దోస్తీగా. పైగా రామయ్య గారికి అధికార పార్టీలో కాస్తో, కూస్తో పలుకుబడి వుంది. అందుకని కూడా తొందరగా దాడి చెయ్యటానికి పోలీసులు కూడా రారు."అంటూ మాటలు కలిపాడు రవీంద్ర.

"అంతేనా! రాఘవేంద్ర తెలివి తేటలు! మనం బళ్లేసు కొస్తే ఆ శబ్దం ఊళ్లో వాళ్లకు తెలుస్తుంది. ఎవడైనా పోలీసులకు ఉప్పందించవచ్చు. ఆటోలో అయితే సేఫ్‌గా వుంటుంది. ఎట్లాగంటే చేపల ఫారానికి ఆటోలు తిరగటం ఎక్కువ. కొద్ది కొద్దిగా చేప పిల్లల్ని కొని వేసుకెళ్లే వాళ్లు ఆటోలే వాడతారు. పైగా చేపలు మేసే మేత ఆటోల్లోనే వేసుకొస్తూ ఉంటారు. ఇంకా చేపల గుంటల్లో వెయ్యటానికి పేడ మొదలగు వాటిని సామాన్లుతోనే ఆటోల్లోనే తెస్తారు. కాబట్టి ఆటో వచ్చిన శబ్దం వినపడినా చేపల ఫారానికి కావాల్సినవేవో తెచ్చారనుకుంటారు. ఇవన్నీ ఆలోచించి, రాఘవేంద్ర మనల్ని చేర్చటానికి ఆటో మాట్లాడాడు." అంటూ ఒకతను వివరించాడు.

"తన కమీషన్ తీసుకుంటే తీసుకుంటాడు గానీ మనకు తింటానికి, తాగటానికి, ఆడటానికి అన్నీ తానే చూసుకుంటాడు. మంచి వ్యాపారమే చేస్తున్నాడు రాఘవేంద్ర" అన్నాడు మరొకతను.

"ఎహె, కబుర్లాపి ఆటమీద ధ్యాస పెట్టండి. ఏ ముక్క పడిందో సరిగ్గా చూడండి" అంటూ ఒకతను గట్టిగా కసిరాడు.

ఆ ఊరు మండల హెడ్ క్వార్టర్ కావటాన ఊళ్లోనే పోలీసు స్టేషనుంది. రెండు మూడు చోట్ల పేకాట స్థావరాలున్నాయి. కోత ముక్కాట జోరుగానే సాగుతుంది. రాఘవేంద్ర బ్రోకరుగా మారి ఆటగాళ్లకు రోజుకో స్థావరాన్ని వెదుకుతాడు. ఫక్కాగా ప్రణాళిక వేస్తాడు. ఒకసారి, అరసారి పోలీసులకు దొరికి పోయినా తేలిగ్గానే బయట పడే మార్గాల్ని చూపుతాడు.

తెల్లవారు ఝాము ఆటే ఎందుకు? రేపటి ప్రోగ్రాం లంక గ్రామాల శివార్లలో వున్న ఏటి పాయలో ఏర్పాటు చేశాను. మీరాడే ఇంతటి కోత ముక్కాటకు తెల్లారురుఝామునే పోవాల్సిన అవసరం లేదు. దారంతా చీకటి. మీ బండి లైట్లే మీకుంటాయి. పైగా నిశ్శబ్దంగా వున్న టైంలో బళ్లు శబ్దం చేసుకుంటూ వెళితే ఇట్టే అనుమానమొస్తది. పగలు బళ్లేసుకుని ఎళ్లినా అంత ఆరా వుండదు. అయినా మిగతా వాళ్లంతా నిద్రమత్తులో వుంటారు. దొంగాట ఆడదామనేగానీ ఉద్దేశ్యం. రేయ్, సుబ్బారావ్! కొంచెం జోరు తగ్గించు అన్నాడు రాఘవేంద్ర. అన్నట్లుగానే ఆ రోజు పేకాటరాయుళ్లు లంకలోవున్న ఏటిపాయలోకి చేరారు. వర్షాకాలం కాదు కాబట్టి నీటి ఆనవాళ్లేమీ లేవు. ఏటి ఇసుకలు చెట్ల పొదలు ఎత్తుగా దుబ్బుగా పెరిగి వున్నాయి. అలాంటి చాటు

ప్రదేశాన్ని ఒక దాన్ని పేకాటకు ఎంచుకున్నారు. టీలు. టిఫెన్లు అక్కడికే సప్లయి అయ్యాయి. చేతులు ఖాళీగా వున్న వాళ్లు టిఫెన్ చేస్తున్నారు. జేబులు ఖాళీ అయిన వాళ్లు పక్కన కూర్చుని ఆట చూస్తూ ఉద్రేక పడిపోతున్నారు. త్వరగా అప్పెవరన్నా ఇస్తే బాగుండును. ఈసారి జాగ్రత్తగా ఆడి ఇంతకింతా సంపాదించొచ్చు అన్న ఆలోచనలో ఉన్నారు.

రాఘవేంద్ర, సురేంద్ర ఇద్దరూ కలసి బండి మీదొచ్చి ఆడేవాళ్లకు కాస్త దూరంగా ఆగారు. వీళ్లను చూస్తూనే సత్యం ఆటదగ్గర్నుంచి లేచొచ్చాడు.

"సురేంద్రా డబ్బు తెచ్చే వుంటావుగా. ముందు నాకే ఇవ్వు. వెంటనే ఇచ్చేస్తాను. నీక్కావలసిన వడ్డీ వేసుకో."

"చూడు సత్యం. నేనిప్పుడు అప్పు ఇవ్వటానికి రాలేదు. బాకీ వసూళ్లకొచ్చాను. లోగడ నీ బాకీ వడ్డీతో కలిపి పాతిక వేలయ్యింది. ఇంకా ఇవ్వటం కుదరదు. ముందు వెనుకటి అప్పు తీర్చు. నాకు డబ్బు చాలా అవసరం." అన్నాడు గట్టిగా.

"నీ డబ్బు ఎక్కడికి పోతుంది సురేంద్రా? నా సంగతి నీకు తెలియదా? ఎవరి కన్నా ఎగ్గొట్టినట్టు విన్నావా? నువ్వు చెప్పు రాఘవేంద్రా. అందరికన్నా ఒక రూపాయి ఎక్కువే ఇస్తాను కానీ ఎవరిదీ పైసా ఎగ్గొట్టను."



"నాకు తెలుసనుకో. నేం గాదు గదా డబ్బిచ్చేది. డబ్బిచ్చేవాడికి నమ్మకముండాలి. ఈసారి వట్టి నోటు రాస్తే సురేంద్ర ఎవరికీ డబ్బు ఇవ్వనంటున్నాడు. ఏదో ఒకటి తాకట్టు పెట్టుకుని గాని ఇవ్వడంట ఆలోచించు. ఇల్లు, పొలమో, బంగారమో ఏదో ఒకటి. ఏం తాకట్టు పెట్టటానికి వీలవుతుందో నువ్వే ఆలోచించుకో. డబ్బు ఇప్పించినందుకు నా కమీషన్ నాకివ్వాలి. వడ్డీ రేటు సురేంద్ర చెప్తాడు. రోజు వడ్డీనో, నెల వడ్డీనో అతనిష్టం. ఇందుకిష్టమయితే చెప్పు."

మారు మాట్లాడకుండా సత్యం తన మెళ్లో గొలుసు తీసి సురేంద్ర చేతిలో పెట్టాడు. దాంతో పాటు వేళ్లకున్న రెండు సుత్తుల్లాంటి ఉంగరాలు కూడా తీసి గొలుసుకు జత చేశాడు.

"టౌనుల్లో వడ్డీల రేట్లు, వడ్డీల రకాలు వింటుంటే మాకే కళ్లు తిరుగుతున్నాయి. అక్కడ మాలాగా తేలిగ్గా అప్పిచ్చే వాళ్లు దొరకరు. అథవా ఇచ్చినా నిలువు దోపిడీ చేసేస్తున్నారు." అంటూ తన దగ్గర రెడీగా వున్న ప్రింటెడ్ ప్రోనోటు బయటికి తీసి పూర్తి చేశాడు సురేంద్ర.

"వడ్డీ నెలకు నూటికి పది రూపాయలు. లోగడ బాకీ పాతిక వేలు చెల్లేసుకుంటున్నా. ఇంకో పదిహేను వేలు మాత్రం ఇప్పుడిస్తా. నీ గొలుసూ, ఉంగరాలూ కలిపి నాలుగైదు కాసులుంటాయని బాగా తెలిసిన వాడివనీ ఈ మాత్రమైనా ఇచ్చా. ఇదీ తొందరగా తీర్చాలి."

సరేనని తలూపుతూ సురేంద్ర పెట్టమన్న చోట సంతకం పెట్టాడు సత్యం. సత్యం చేతిలో పదిహేను వేలు పెడుతూ ఇంకెవరన్నా అప్పు కోసం వస్తున్నారేమోనని ఆబగా చూసుకుంటున్నాడు సురేంద్ర.

తన కమీషన్ పదిహేను వందలని రాఘవేంద్ర వెంటనే గుంజేసుకున్నాడు. ఈ పూటకి ఈ మాత్రమైనా అప్పు దొరికింది. ప్రస్తుతానికి ఇది చాలు అనుకుంటూ సత్యం వెళ్లి ఆటలో కూర్చున్నాడు. ప్రొద్దున పోయిందంతా తిరిగి సంపాదించాలి. ఇప్పుడిక్కడే సురేంద్ర బాకీ తీర్చాలి అనుకున్నాడు. కానీ లక్ష్మీదేవి సత్యం జేబులోకి రావటానికి ఇష్టపడలా. ఆట వెంబడి ఆట ఓడిపోయిన కొద్దీ డబ్బులన్నీ అయిపోయే దాకా కూర్చుని అప్పుడు లేచాడు సత్యం. బాగా ఎండెక్కింది. నీ బిర్యానీ ప్యాకెట్ అలాగే వుంది. తిని వెళ్లమన్నా సత్యం మనసు తిండి మీదకు పోలేదు. అన్యమనస్కంగా తన ఊరి దారి పట్టాడు. ఇంటికెళ్లే సరికి తమ వీధి మొదట్నుంచే జనాలు గుంపులు గుంపులుగా కనపడ్డారు.

"ఎక్కడికెళ్లావురా సత్యం! ప్రొద్దుట్నుంచీ ఎన్నిసార్లు నీకు ఫోన్ చేశాం? స్విచ్‌డాఫ్..స్విచ్‌డాఫ్. మీ అన్న గోపాలం అతని భార్యా ఇద్దరూ స్కూటర్ మీద వస్తుంటే లారీ గుద్దిందట. ఇద్దర్నీ అంబులెన్స్‌లో గుంటూరు గవర్నమెంట్ ఆస్పత్రిలో తరలించారంటరా. ఎట్లా వుంటదో ఏమో?" అన్నారు ఇంటి దగ్గరవాళ్లు.

సత్యానికి కళ్లు చీకట్లు కమ్మినట్లయినవి. తాను అందుబాటులో వుంటే అన్నా, వదినల వెంబడి వుండేవాడు. ఎవరు తీసుకెళ్లారో! ఆస్పత్రికి. ఎట్లా వుండారో! అనుకుంటూ అక్కడవున్న జనం వంక కళ్లెత్తి చూడలేకపోయాడు. సత్యం ఫ్రెండ్ సత్యం దగ్గరకు వచ్చి "మనోళ్లు కొందరు గుంటూరు వెళ్లొచ్చారు. ఏం లాభం లేదనే అంటున్నారు. మీ అన్న కొడుక్కు ఫోన్ చేశాం. మనమూ గుంటూరెళదాం. రా నా బండెక్కు" అంటూ సత్యాన్ని తన వెంబడి తీసుకెళ్లాడు. సత్యం అన్నా, వదినల శవాల్ని మర్నాడు గుంటూరు నుండి ఇంటికి తీసుకొచ్చారు. అన్న పెద్ద కొడుకు వంశీకృష్ణ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. చిన్నవాడు ఇంటి దగ్గరే వుండి టెన్త్ క్లాస్ చదువుతున్నాడు. అన్నా, వదినల చివరి క్షణాల్లో తాను లేకుండా పోయానన్న బాధ బాగా కలిగింది సత్యానికి. వంశీకృష్ణ సూటిగా చూడలేకపోతున్నాడు. వంశీకృష్ణకు అన్ని పనుల్లోనూ తానై, అంతటా రాఘవేంద్రే పూనుకున్నాడు. కర్మకాండలకు కావలసిన సామాగ్రి అంతా తెప్పించి తానే దగ్గరుండి వంశీకృష్ణ భుజాల చుట్టూ చేయి వేసి ఓదారుస్తూ, ఏ పనిలోనూ లోటు లేకుండా సజావుగా జరిపించి వేశాడు. దగ్గర బంధువుల కంటే ఆత్మీయంగా బాధ్యతగా మెలుగుతున్నాడు. దినవారాలు కూడా ఏ లోటు లేకుండా పూర్తి చేయించాడు. ఇప్పుడు వంశీకృష్ణ వాళ్ల ఆర్థిక విషయాలన్నీ రాఘవేంద్ర తన గుప్పిట్లోకి తీసుకున్నాడు.

"బాబాయ్! కాలేజ్‌కు వెళ్లి చదవాలని లేదు. ఇంటి దగ్గరే వుండి వ్యవసాయం పనులు చూసుకుంటాను. నేను కాలేజ్‌కు వెళితే తమ్ముణ్ణెవరు చూసుకుంటారు" అన్నాడు వంశీ.

"నేనూ, మీ పిన్నీ చేసుకుంటాం తమ్ముణ్ణి. మా పిల్లల్తో పాటే వుండి చదువుకుంటాడు. నువ్వు కాలేజ్ కెళ్లి ఇంజనీరింగ్ పూర్తి చేసుకో. డిగ్రీ వున్న దారి రాదు అని ఎంతగానో నచ్చ చెప్పాడు వంశీకి సత్యం.

"మీకు పదెకరాల పొలం వుంది. వ్యవసాయంలోనూ బాగా లాభాలు తియ్యొచ్చు. ఇంటి దగ్గరుంటే తమ్ముణ్ణి చూచుకోవచ్చు. నీ ఐడియానే కరెక్ట్ వంశీ కృష్ణా! జాబ్ చేస్తే ఇంతకంటే ఎక్కువేం మిగులుతుంది? అంటూ వంశీకృష్ణనే సమర్థించాడు రాఘవేంద్ర.

"మీ నాన్న కోడిపందాలు బాగా వేశేవాడు. ఎంతో మోజుతో పుంజుల్ని పెంచేవాడు. మీ చావిట్లో వాటిని విడిగా పెంచుతూ వుండేవాడు. జీతగాడు వాటిని ఎలా చూస్తున్నాడో చూద్దాం పద" అంటూ చావిట్లోకి దారి తీశాడు. వెంటే వంశీ కూడా రాఘవేంద్రను అనుసరించాడు. పెద్ద పెద్ద పుంజులు అయాదారు వున్నాయి. వేటికవే విడివిడిగా గూళ్లలో కట్టేసి వుంచారు. 'కోడిపందాలు బాగా సరదాగా వుంటాయి. వీటిని మేపటమూ చాలా ఖర్చుతో కూడుకున్నది. మీ నాన్న శ్రద్ధగా కోళ్ల మేతతో పాటు, బాదం పలుకులూ, జీడిపప్పు పలుకులూ కూడా కలిపి మేపేవాడు. తన పుంజులకు బాగా ట్రెయినింగ్ ఇచ్చి వుంచాడు. వీటిని కొన్నాళ్ల పాటుంచు. మీ నాన్నకు గుర్తుగా వుంటాయి. ఈ లోగా ఎక్కడన్నా పందేలుంటే నేను వేయించుతాను. మనవి డేగలు, ఎదుటివాళ్ల కాకుల్ని ఊరికే మట్టి కరిపించేస్తాయి" అంటూ అక్కడున్న పుంజుల్లోని జాతుల్నీ వాటి లక్షణాల్నీ చెప్పసాగాడు. అన్నట్లుగానే రాఘవేంద్ర ఏ దాడిలోనూ చిక్కకుండా, ఏ ఇబ్బందీ లేకుండా రెండు సార్లు కోడిపందాలకు వంశీ కృష్ణ వాళ్ల పుంజుల్ని తీసుకెళ్లాడు. రెండోసారి వంశీకృష్ణ కూడా వెళ్లాడు. తన పుంజు గెలిచి ఎదుటి వాడి పుంజును చంపేసింది. చచ్చిన పుంజుతో పాటు పందెం డబ్బూ తెచ్చిపెట్టింది. రెండుసార్లు వచ్చిన పందెం డబ్బులోంచి రాఘవేంద్ర తన కమీషన్ తీసుకున్నాడు. చచ్చిన పుంజుల్తో రకరకాల వంటకాలు చేయించి మంచి విందు భోజనాన్ని తన పేకాట కస్టమర్లకు తినిపించాడు రాఘవేంద్ర. పుంజుల సహాయంతో తేలిగ్గా డబ్బు సంపాదించవచ్చని వంశీకృష్ణ కనిపించింది. ఇదంతా బాగా సరదాగానూ అనిపించింది.

అన్నా వదినల మరణంతో సత్యానికి పేకాటంటే రోత పుట్టింది. సురేంద్ర బాకీ కూడా తీర్చేసి గొలుసూ, ఉంగరాలు తెచ్చేసుకున్నాడు. వంశీ విషయంలో మాత్రం బాధపడుతున్నాడు.

"వంశీ! నువ్వు చిన్నవాడవు. నీకీ కోడిపందాలవీ వద్దు. రాఘవేంద్ర మాటలు నమ్మబోకు. ఇప్పటికైనా మించి పోయిందేం లేదు. కాలేజీ కెళ్లి చదువుకో. అని ఎంతగానో సత్యం నచ్చ చెప్పాడు.

కానీ అవేవీ వంశీ చెవుల కెక్కలేదు. కోళ్లను మరింత శ్రద్ధగా పెంచసాగాడు. "ఎన్నాళ్లని మీ బాబాయి

ఇంట్లో తింటారు? మీ కొక వంట మనిషిని చూస్తాను. వంట చేసి పెడుతుంది. పని మనిషి ఎలాగూ వున్నది" అంటూ వంట మనిషిని కూడా రాఘవేంద్రే ఏర్పాటు చేశాడు. తరచూ వంశీ వాళ్ల ఇంట్లో రాఘవేంద్ర ఏదో ఒకటి పర్యవేక్షిస్తూ కనపడుతూ వుంటున్నాడు.

"ఈ రోజుల్లో ఇదేం తప్పు కాదు. ఇదసలు మందు కిందకే రాదు. ఒంట్లో చల్లగా వుండటానికి తాగే బీరు ఇది. తాగు అంటూ బీరుతో మొదలు పెట్టించి ఇప్పుడు వంశీకృష్ణ తరచూ బారు కెళ్లేటట్టు చేశాడు రాఘవేంద్ర. తన మందు ఖర్చు కూడా ఇప్పుడు వంశీకృష్ణే భరించేటట్లు చేసుకున్నాడు. "ఇప్పుడు వ్యవసాయ పన్లేమీ లేవుగా. నిన్నీవాళ టౌన్లోని ఒక క్లబ్‌లోకి తీసుకెళతాను. మన వాళ్లను పరిచయం చేస్తాను. నీకు నచ్చితే తర్వాత సభ్యత్వం తీసుకుందువుగానీ అంటూ ఒక సాయంకాలం క్లబ్‌లోకి తీసుకెళ్లి కొంతమందిని పరిచయం చేశాడు. అంతా చదువుకున్న వాళ్లలాగే వున్నారు. ఉద్యోగస్తులూ, వ్యాపారస్తులూ ఉన్నారు. ఇక్కడ వీళ్లంతా ఆడేది పేకాటే. సరదాగా రోజూ కాసేపు ఆడుకుంటారు. పగలంతా కష్టపడిందానికి రిలాక్సవుతారు. పెద్ద పెద్ద వాళ్లు చాలామంది వస్తారు ఇక్కడకు. అలాంటివాళ్లు లక్షల్లో ఆడుతూ ఉంటారు. పెట్టుబడి లేని వ్యాపారం. వాళ్ల తెలివి తేటలే పెట్టుబడి పెట్టి రోజుల్లోనే లక్షాధికారులవుతున్నారు. ఎవడి మామూళ్లు వాడు తీసుకుని ఆడుకోవటానికి పర్మిషనిచ్చేస్తున్నారు. భయపడాల్సిన పనేమీ లేదు. ఈ టేబుల్ దగ్గర కూర్చున్న వాళ్లు బ్రాకెట్ ఆడుతున్నారు. ఈ బ్రాకెట్‌లో "కల్యాణ్, రాజధాని నైట్" లాంటి ఆటలెన్నో ఉంటాయి. మన ఊళ్లో వాల్లు కూడా జూదం, మట్కా, నెంబర్లాట ఇవ్వన్నీ బాగానే ఆడతారు. నెమ్మదిగా నీకే తెలుస్తాయి. ప్రొద్దున్నే విమానమెక్కి పెద్ద నగరాల్లో పేకాట ఆడి సాయంకాలానికల్లా ఇంటికొచ్చే పెద్ద మనుషులు చాలామంది ఈ రోజుల్లో కనబడుతున్నారు. వాళ్లే తమ ఆలోచన్లతో, తెలివితో గంటల్లోనే లక్షలు సంపాదిస్తున్నారు." అంటూ వంశీకృష్ణకు పేకాట ప్రపంచాన్ని పరిచయం చేశాడు.

"వంశీ! నువ్వు ఒంటరిగా వుండి బాధపడుతూ వుంటావు. అప్పుడప్పుడూ ఇలాంటి చోట్లకు వస్తే కాలక్షేపంగా వుంటుంది అని ఇవ్వన్నీ చెప్పాను. నీకు ఇంటరెస్ట్ ఉంటేనే చూడు. పేకాట ఆడాలంటే ఇక్కడికే రానక్కర్లేదు. ఏ పాడుబడ్డ ఇంట్లోనైనా ఎవరి కంటబడకుండా ఆడుకోవచ్చు. అలాంటి చోట్ల ఆడే వాళ్లూ వుంటారు. కానీ నువ్వు చదువుకున్న వాడివి. పరిసరాలు కూడా నచ్చాలిగా. ఇలాంటి చోట్ల అప్పుడప్పుడూ సంక్షేమ కార్యక్రమాలు కూడా జరుపుతూ వుంటార్లే. మన చేతిలో ఎప్పుడూ రెడీ క్యాషే వుండక్కర్లేదు. సమయానికి డబ్బొచ్చే విధానాలు నాకు బాగానే తెలుసు అని కూడా అన్నాడు. "తెలివితేటలుంటే గంటల్లో లక్షాధికారులు కావచ్చు" అన్న రాఘవేంద్ర మాటలు వంశీకృష్ణ మనసులో బాగా నాటుకున్నాయి. పూర్తిగా రాఘవేంద్ర పన్నిన రంగుల వలలో ఇరుక్కుపోయాడు వంశీ.

సత్యంతో పాటు పిన్ని అన్నపూర్ణ కూడా ఎన్నో విధాలుగా నచ్చ చెప్పింది. కానీ వంశీ ఏమీ వినిపించుకునే స్థితిలో లేడు. లాభం లేదని అన్నపూర్ణ వంశీ వాళ్ల అమ్మ, తాతయ్యలను రమ్మనమని కబురు చేసి విషయమంతా చెప్పింది. కొద్దిరోజులు వాళ్లతోపాటు వంశీని తీసుకెళ్లమని సలహా ఇచ్చింది. ఆ మాట ప్రకారం వంశీని తమతో పాటు ఊరికి రమ్మని అడిగారు.

"తాతయ్యా! నేను మీతో పాటు వస్తే తమ్ముడి చదువు పాడవుతుంది. వీలుంటే మీరే ఇక్కడ కొన్నాళ్లుండండి. తమ్ముడికి తోడుగా వుంటారు. నేను పనుల మీద బయటికెడుతూ ఉంటాను. నాకు నిశ్చింత మీరు కూడా ఇక్కడే వుంటే" అని అన్నాడు. కొన్నాళ్లు వాళ్లూ అక్కడే వున్నారు.

రాఘవేంద్ర మాయాజాలంలో పడిపోయిన వంశీ కృష్ణ ఇప్పుడు జూదరి, తాగుబోతూ అయ్యాడు. తాగి ఎక్కడపడితే అక్కడ పడిపోతున్నాడు. ఎవరో ఒకరు చూసి ఇంటికి చేర్చే పరిస్థితి వచ్చింది. కోడి పందేలు వేస్తూనే వున్నాడు. పేకాట ఆడుతూ చాలా డబ్బులు తగలేస్తున్నాడు. అప్పులు పెరిగిపోతున్నాయి. కమీషన్‌గా రాఘవేంద్రకు వేలకు వేలు ముడుతున్నాయి. పొలం కూడా కొంత తాకట్టు పెట్టించాడు రాఘవేంద్ర. ఏ పిల్లనైనా తీసుకొచ్చి ముడిపెడితే కాస్త బాధ్యతగానైనా వుంటాడేమో! ఆ వచ్చే పిల్ల ఇంటినీ, మొగుడ్నే కనిపెట్టుకుని వుంటుంది." అని సంబంధాలు చూస్తున్నారు పిన్ని, బాబాయి, తాతయ్య, అమ్మమ్మా. ఏ పిల్ల తల్లిదండ్రులూ ముందుకు రావటంలా తమ పిల్లనివ్వటానికి, ఇల్లూ, వాకిలీ, పొలం, పుట్రా, పెద్దవాళ్లూ జాగ్రత్త చేసిన వెండీ, బంగారం అన్నీ వున్నాయి. కానీ తాగుబోతు, జూదరిగా ముద్రపడ్డ వంశీకృష్ణ ఎవరికీ నచ్చటం లేదు.

కాలేజీలో చదువుతున్న తమ్ముడు ఫోన్ చేసి నీ తాగుడులో పడి నాకు డబ్బులు పంపటం మర్చిపోకు" అంటున్నాడు. సరైన టైంలో డబ్బందకపోతే నేను గూడా చదువు మానేసి ఇంటికొచ్చి పుంజులకు దాణా తినిపిస్తూ కూచోవాలి" అని అంటున్నాడు.

రాఘవేంద్ర తన పరిధిని మండలస్థాయి నుంచి పెద్ద పెద్ద నగరాలకు విస్తరించుకుంటూ పోతున్నాడు. ఎంతోమంది తెలివిగల వాళ్లను కూడా తన చక్రవ్యూహంలో బంధించి వేస్తున్నాడు." మనూరి వాళ్లు అమెరికాలో వుంటూ క్యాసినో ఆడుతూ ఎంత సరదాగా ఉంటుందో ఇక్కడ కొచ్చినప్పుడు చెప్తుంటే వినటంలా? ఇదీ అంతే. బతుకులు సరదా లేకపోతే ఎలా? కాలక్షేపానికి ఆడటం, ఎంతోకొంత ప్రైజ్ మనీ తెచ్చుకోవటం. వందపెడితే వెయ్యి వస్తుంది. వెయ్యి పెడితే లక్ష వస్తుంది. ఆ అదృష్టం నీకే వస్తుందేమో? ఆలోచించుకో. ఆ గంటలోనే డబ్బు తీసుకుని వెనక్కు వచ్చేయొచ్చు. పెద్ద పెద్ద ఊళ్లలో ఆటలు ఇప్పుడు ఇలాగే వుంటున్నాయి. ఒకసారి వెళ్లి వస్తే ఊరూ చూసినట్లు ఉంటుంది. సరదాగా ఆడి అదృష్టాన్ని వెతుక్కున్నట్లుగా ఉంటుంది. మీరెళతానంటే అంతా నేను ఫ్రీగా అరేంజ్ చేస్తాను. అంటూ తన పరిచయస్తులనూ వారి ద్వారా మరికొందరిని ఊబిలోకి లాగేస్తున్నాడు.

"మన ఏరియాలో నీకేం కలిసి రావటం లేదు. ఈ సారి బ్యాచ్ వాళ్లు వెళ్లేటప్పుడు నిన్ను గూడా గోవా పంపిస్తాను ఆడటానికి, రెడీగా వుండు" అని వంశీ కృష్ణతో చెప్పాడు రాఘవేంద్ర.

వంశీని ఎలాగైనా కాపాడుకోవాలని సత్యం ఎన్ని విధాలుగానో ప్రయత్నిస్తూనే ఉన్నాడు.

"పేకాట ఆడేవాళ్లవి గానీ, ఆడించేవాళ్లవి గానీ వివరాలు తెలియజేసినట్లైతే వాళ్ల పేర్లు గోప్యంగా వుంచుతాను. పోలీసు శాఖకు సహకరించండి." అన్న డిఐజి గారి పేపరు ప్రకటన, ప్రకటనలో ఇచ్చిన ఫోను నంబరు సత్యం మనసులో మెదులుతూ వున్నది.

తనపై వాళ్ల తోడ్పాటుతో, ఎక్కడెక్కడి వాళ్లనో పోగు చేసి గోవా ట్రిప్ ఏర్పాట్లలో రాఘవేంద్ర వున్నట్లు సత్యం పసిగట్టాడు. వంశీకృష్ణ ప్రయాణపు ఏర్పాట్లను గమనించాడు. పని వాళ్లకు చెప్పిన మాటల ద్వారా వాళ్ల ఎన్నింటికీ బయల్దేరేదీ అర్థమయింది సత్యానికి. ఆలస్యం చేయకుండా డిఐజి గారిచ్చిన నంబరుకు ఫోన్ చేసి వివరాలు చెప్పాడు." దయచేసి ఈ రోజు సాయంత్రం మీరు గన్నవరం విమానాశ్రయానికి వెళ్లండి సార్. రాఘవేంద్ర అతను గోవా తీసుకెళ్లే జూదర్ల బ్యాచ్ అందరూ దొరుకుతారు. ఆ రాఘవేంద్రను అరెస్టు చేసి జైల్లో వేయండి సార్. ఎన్నో కుటుంబాలను కాపాడిన వాళ్లవుతారు" అంటూ విన్నవించుకున్నారు.

కొంతమంది అధికారుల ప్రాపకం ఉన్నా ఈ సారి జరిగిన పోలీసుల మెరుపు దాడిలో రాఘవేంద్ర అరెస్టు కాక తప్పలేదు. అతని వలన నష్టపోయిన వారి కుటుంబ సభ్యులు మేమంతా వెళ్లి రాఘవేంద్రకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్తాం. అతను జైల్లో నుండి బయటకు రాకుండా చూడాలన్న పట్టుదలతో వున్నారు.

"నాపేరు బయటపడ్డా ఫర్వాలేదు. కొన్ని కుటుంబాలైనా బాగుపడతాయి." అన్నా నిశ్చయానికొచ్చాడు సత్యం. వంశీ లాంటి కొందరినైనా రాఘవేంద్ర విసిరే గాలాన్నుంచి రక్షించితే తనకు మనశ్శాంతిగా ఉంటుందని భావిస్తున్నాడు.



కొత్త పుస్తకాలు

కథలు రాయడమెలా?

కథలు రాయడమెలా?
రచయిత: శౌరి కృష్ణమూర్తి
ప్రతులకు: నవ చేతన పబ్లిషింగ్ హౌస్
గిరి ప్రసాద్ భవన్, జి. ఎస్. ఐ పోస్టు
బండ్లగూడ (నాగోల్)

కథా కథన రహస్యాలను విప్పి చెప్పిన పుస్తకం నన్నయ భారతం రాసేటపుడు తన కవితా నిర్మాణ పద్ధతి గురించి చెప్తూ ప్రసన్న కథాకలితార్థ యుక్తిలో నారసి...అంటూ చెప్తాడు. పురాణాలు, ప్రబంధాలు పద్య వాక్యాలైనా అవన్నీ కొన్ని కథల సమాహారాలే.

పిల్లల నుంచి పెద్దల వరకు అందరినీ అలరించే ప్రక్రియ కథ. చిన్నప్పుడు కథలు వినాలని, పెద్దయ్యాక కథలు రాయాలని చాలా మందికి కుతూహలం ఉంటుంది. బల్లల కుర్చీలను తయారు చేసినట్లు రచయితలను ఎవరూ తయారు చెయ్యలేరు. కవులకు ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం ఉండాలని అన్నారు. ఇది కథకులకు కూడా వర్తిస్తుంది. ప్రతిభ అంటే తెలివితేటలు అంటే సృజనాత్మక శక్తి. దేన్నైనా కొత్తగా చెప్పే శక్తి ఉండాలి. అప్పుడు మట్టి ముద్దనైనా అందమైన శిల్పంగా మార్చగలడు. వ్యుత్పత్తి అంటే పాండిత్యం. పూర్వ రచయితల పుస్తకాలు చదవడం, వాటి రచనా నిర్మాణ పద్ధతులు ఆకలింపు చేసుకోవడం. అభ్యాసం అంటే సాధన. సాధనమున పనులు సమకూరు ధరలోన అన్నట్లుగా కథలు రాయడం సాధన చెయ్యాలి. అప్పుడు మొదటి కథ నుంచి పదో కథకు మంచి పరిణతి వస్తుంది.

కథకులు కాగోరే వారికి ఈ మూడు అవసరమని ప్రసిద్ధ కథకులు శ్రీ శౌరి కృష్ణమూర్తి అంటారు. 'కథలు రాయడమెలా' అనే పుస్తకంలో రచయితలు కథారచనలో పాటించవలిసిన మెలకువలు గురించి విపులంగా విశదీకరించారు.

ఈ పుస్తకంలో కథంటే ఏమిటి?, కథా రచన, కథల రకాలు, శిల్పము మొదలైన 8 వ్యాసాలున్నాయి. ఈ పుస్తకాన్ని గురించి శ్రీ కొడవటిగంటి కుటుంబరావు రచయితను గురించి శ్రీ కాళోజీ నారాయణరావు పరిచయం చేశారు. 'కథ అంటే ఏమిటి' అనే వ్యాసంలో హెన్రీ థామస్, బ్రూస్ ఫాటిసన్, సోమర్ సెట్‌మామ్ మొదలగు రచయితల అభిప్రాయాలను ఉదహరిస్తారు.

సంఘటన లేక క్రియాత్మక రూపంలోన్నైనా సంభాషణలతోనైనా, వర్ణన లేక కథా ప్రస్తావనతోనైనా కథను మొదలు పెట్టవచ్చని అంటారు. దీని గురించి వివరిస్తూ ప్రసిద్ధ కథకుల కథల్లోని వాక్యాలు ఉదహరిస్తారు. కథా రచనలో కథా వస్తువుగా కన్నవి, విన్నవి, ఊహించనవి ఏ వస్తువునైనా స్వీకరించవచ్చని 'కథా రచన' వ్యాసంలో చెప్తారు.

'మొదటి కథ' వ్యాసంలో రచయితలు కథ రాసిన తర్వాత కథకు ఏం పేరు పెట్టాలి అని విషయం గురించి వివరిస్తూ ప్రధాన పాత్రల పేర్లు మూడు గాని ఎక్కువ పదాలను గానీ శీర్షికగా పెట్టవచ్చని తెలియపర్చారు.

ఏ కథకైనా ప్రారంభం, ముగింపు ముఖ్యమని చెప్తూ ప్రసిద్ధ రచయితల కథలు కొన్నింటిని ఉదహరించారు. గురజాడ 'ది దుబాయ్' కథను ఉదాహరణగా ఇచ్చి ఆ కథలోని నాటకీయ శైలి, మృదువైన హాస్యం, వ్యంగ్యం, సస్పెన్సు, ముగింపు పరిశీలించమని అంటారు.

'కథా రూపాంతరాలు' వ్యాసంలో చలం, గురజాడ, శ్రీపాద, తాపీ మేస్త్రి కథల్లో పాత్రల చిత్రీకరణలో ఎలాంటి మెలకువలు పాటించారో వ్యాఖ్యానించారు. గురజాడ దిద్దుబాటు కథను ఉదహరణగా ఇచ్చి ఆ కథలోని శిల్పాన్ని పరిశీలించమని చెప్తారు. ఈ వ్యాసాల్లో 'శిల్పము' అనే వ్యాసం చదవదగినది. కథలు రాయాలనే అభిరుచి ఉండి ఎలా రాయాలో తెలియని వాళ్లకు, ఏ కాగితాలపై రాయాలో, పత్రికలకు ఎలా పంపాలో అన్నీ వివరంగా తెలిపారు. ఈ పుస్తకం చివరలో ఈ పుస్తకంపై వచ్చిన సమీక్షలు ప్రచురించారు. కథలు రాయాలనే కుతూహలం కలవారికి ఈ పుస్తకం పెద్ద బాల శిక్షలాంటిది.

- మందరపు హైమావతి
9441062732

చుక్కల చిత్రాలు



చుక్కల్ని కలిపి ఓ చిత్రాన్ని పూర్తి చేయడం మనకు తెలుసు కానీ చుక్కలతో ఓ రూపు తెచ్చేస్తే...! స్వీడన్‌కు చెందిన 23 ఏళ్ల జులియా కొసెవా కలంతో జలదరించిన చుక్కల నుంచి రూపు దిద్దుకున్నాయీ చిత్రాలు. ఎప్పటి నుంచో ఉన్న ఈ తరహా కళను స్టిప్లింగ్ అంటారు. ఇంత అద్భుతంగా చిత్రాల్ని వేయడమనేది మామూలు విషయం కాదు. ఒక్కో చిత్రానికి 40 నుంచి 100 గంటల సమయం పడుతుంది. నల్ల సిరా బాల్ పాయింట్ పెన్‌తో ఒక్కో చుక్కను స్పష్టంగా ఊహిస్తూ కొన్ని లక్షల చుక్కలతో ఖాళీ కాగితాన్ని ఓ బ్లాక్ అండ్ వైట్ ఫొటోలా తీర్చిదిద్దే ఈ కళ అసామాన్యం. చాలా ఓపిక కావాలి. చేతి నరాల వ్యాధి బారిన పడినా మరో మాస్టర్ పీస్‌ను పటం కడుతోంది జులియా.

అడవే వారి లోకం. బయట ప్రపంచంలో ఏమీ జరుగుతుందో తెలియదు. సూర్యుడు వస్తే పగలని, చంద్రుడు వస్తే రాత్రి అని తెలుసు. ప్రసవ వేదన భరించే మహిళకైనా, వ్యాధి సోకిన వ్యక్తికైనా ఆకు పసురే వైద్యం. అది ఫలించకుంటే మృత్యు ఒడే వారి చిరునామా. చదువంటే తెలియదు. రోడ్ల వసతి అసలే లేదు. అలాంటి వారిపై ఒక డాక్టర్ దృష్టి పడింది. ప్రాణాలు పోయటం తెలిసిన డాక్టరు అడవిని కూడా వ్యవసాయ క్షేత్రంగా మార్చగలడని నిరూపించాడు. నగరంలోని కాలుష్యంతో విసుగు చెంది మందుల్లేని ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలనే పట్టుదల, సంకల్పమే అతన్ని ముందుకు నడిపించింది. దాని కోసం ఒక ప్రాంతాన్ని ఎంచుకున్నాడు. అదే పూణెకు 45 కిలోమీటర్ల దూరంలోనున్న సహ్యాద్రి పర్వత శ్రేణి దగ్గరున్న వెల్హీ తాలూకాలోని దానీప్ ప్రాంతం. దానిని ప్రపంచ పర్యాటక స్థాయికి చేర్చాడు డాక్టర్ ప్రవీణ్ కోర్డియా.

అడవినే మార్చేశాడు

అతను వృత్తిరీత్యా డాక్టర్. పూణెలో 22 సంవత్సరాలుగా సొంత హాస్పిటల్ నడుపుతున్నాడు. వృత్తిలో ఎంత రాణించినా ఏదో తెలియని అసంతృప్తి. నగరంలో పెరుగుతున్న జనాభాతో పాటు ఊపిరి సలుపుకోలేనంత కాలుష్యం కోరలు చాచింది. దీంతో శరీరాన్ని రోగాలు చుట్టుముట్టి మందులకు నిలయంగా మారటాన్ని చూస్తున్నాడు. తన కొడుకు ఆస్తమా వ్యాధితో నిరంతరం బాధపడుతున్నాడు. వచ్చిన ఆపదను గ్రహించి మనిషి జీవించడానికి ఇది సరైన విధానం కాదని నిర్ణయించుకున్నాడు. తన కుటుంబంతో కలిసి దానీప్ ప్రాంతానికి బయలుదేరాడు. అక్కడ 110 ఎకరాల భూమిని కొన్నాడు. బంజరు భూమిగా ఉన్న ప్రాంతాన్ని కుటుంబమంతా కష్టపడి వ్యవసాయ భూమిగా మార్చారు. అందులో 2.5 లక్షల మొక్కలను నాటారు. కానీ వారి కష్టం ఫలించలేదు. కొన్ని మొక్కలు అడవిలోని జంతువులకు ఆహారంకాగా, ఇంకొన్ని మొక్కలు దావాగ్నికి కాలిపోయాయి. అయినా వారు నిరుత్సాహ పడలేదు. తిరిగి 45 ఎకరాలలో మొక్కలు నాటారు. ఆ మొక్కలను 50 వేల చెట్లు, వెయ్యి రకాల జాతుల మొక్కలతో ఒక మోస్తరు దట్టమైన అటవీ భూమిగా మార్చారు. వారే ఆశ్చర్యపోయేంతగా చెట్లు పెరిగాయి. అంతటితో ఆగక ఇంకా అభివృద్ధి చేయాలనుకున్నాడు. అల్లోపతి ప్రాక్టీసు మానివేసి హాస్పిటల్‌ను మూసె య్యాలని, ఎప్పుడూ ఇంగ్లీషు మందులు వాడకూడదని నిర్ణయించుకున్నాడు. తనకు చివరి దశలో ఐసియు బెడ్‌పై గడపడం ఇష్టం లేదని, తుది శ్వాస వరకూ ఆరోగ్యకరమైన జీవితాన్నే గడపాలనుందనే విషయాన్ని తన భార్య తో చెప్పాడు. ఆ ప్రాంతాన్ని ఎకో విలేజి గా (పర్యావరణ గ్రామం తయా రు చేయా లని నిర్ణయించుకున్నాడు. ఆలస్యం చేయకుండా అక్కడే మట్టి ఇటుకలతో మట్టి ఇంటిని నిర్మించుకుని కుటుంబంతో స్థిరపడ్డాడు. పండ్ల మొక్కలను, కూరగాయల మొక్కలను మందులు లేకుండా సహజసిద్ధంగా పెంచడం ప్రారంభించారు. అక్కడున్న రైతులతో కలిసి వ్యవసాయంలో మెలకువలను నేర్చుకున్నారు. వ్యవసాయంలోని వ్యర్థ పదార్థాలను ఉపయోగించి బయోగ్యాస్‌ను ప్రయోగాత్మకంగా తయారు చేశారు. వారు నేర్చుకున్న అనుభవంతో విద్యుత్ ఉత్పాదనలోనూ అనేక ప్రయోగాలు చేశారు. సోలార్ ఫలకోలను, గోబర్ గ్యాస్‌ను, సోలార్ కుక్కర్లను తయారు చేశారు. ఆ ప్రాంతంలో చెరువులను తవ్వి వర్షపు నీటిని నిల్వ చేసి సాగులోకి మరలించారు. తక్కువ ఖర్చుతో పవర్ గ్రిడ్‌ను ఉపయోగిస్తూ ప్రతి నీటి చుక్కను పొదుపు చేశారు. డాక్టర్ కుటుంబం ఆ ప్రాంతంతో, అక్కడి మనుషు లతో మమేకమైనారు. అక్కడి రైతులను సేంద్రీయ వ్యవసాయం చేయడానికి ప్రోత్సహించారు. పండిన సేంద్రీయ ఉత్పత్తులను పూణెలోని మార్కెట్‌లో రైతుల చేత అమ్మించారు. పూణెలో అగర్‌బత్తీ, ఆయిల్ ప్రెస్ యూనిట్, ఔషధ మూలికల సంస్థలను స్థాపించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. గురుకుల తరహాలో ఒక స్కూల్‌ని స్థాపించారు. ఈ పనులన్నింటికీ అక్కడున్న 40 కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలిచారు. కొన్నేళ్ల తరువాత ఆ ప్రాంతం పర్యాటక కేంద్రంగా మారింది.

చుట్టూతా పర్వతాలు, పండించుకున్న ఆహారం, సహజ సిద్ధమైన ప్రకృతి వారిని ఎంతగానో ఆకట్టుకుంది. అప్పటికి ఆ కుటుంబం ఘందులు వాడక 15 సంవత్సరాలైంది. వాళ్ల అబ్బాయికి అక్కడ వెళ్లిన తర్వాత ఆస్తమా లక్షణాలే కనబడలేదు. అల్లోపతి వైద్యాన్ని పూర్తిగా ఆపేశారు. మందుల్లేకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలనుకునే వారి కోసం పూణెలో ఉచిత క్లినిక్‌ను ప్రారంభించాడు. ఎకో విలేజిని చూడటానికి వచ్చే దేశవ్యాప్త పర్యాటకులకు సేంద్రీయ వ్యవసాయం గురించి చెప్పడం, ఎరువులతో పండిన ఆహారం, ట్రెక్కింగ్ సదుపాయాలను కల్పించడం ఎజెండాగా పెట్టారు. అక్కడే ఉండాలనుకొని వచ్చే వారి కోసం నివాసాన్ని, ఔషధ మూలికల మందులను ఉచితంగా అందించారు. శారీరక వ్యాయామాలు, ప్రకృతికి దగ్గరగా జీవించడం, మంచి ఆహారమే ఆరోగ్యకరంగా జీవించడానికి అవసరమని నమ్ముతున్నాడు డాక్టర్ కోర్డియా.

\- కుమారి

ఉసిరిక జ్యూస్

కావాల్సిన పదార్థాలు:

విత్తనాలు లేని ఉసిరిక ముక్కలు - ఒక కప్పు

పంచదార - కప్పు

అల్లం ముక్కలు - 2

తయారీ విధానం:

ఒక కప్పులో ఉసిరిక ముక్కలను తీసుకోవాలి. తర్వాత ఉసిరిక ముక్కలను, అల్లం ముక్కలను కలిపి గ్రైండ్ చేయాలి. గ్రైండ్ చేసిన పేస్ట్ నుంచి రసం తీయాలి. తర్వాత ఆ రసంలో పంచదార వేసి కలపాలి. పంచదార కలిపిన ఉసిరిక రసాన్ని వడపోసుకోవాలి. దీని తయారీ సమయంలో నీళ్లు కలపవద్దు. అవసరమైతే తాగే ముందు కొంచెం వాటర్‌గానీ, ఐస్ ముక్కలుగానీ కలుపుకోండి. అంతే తియ్య తియ్యని ఉసిరిక, అల్లం జ్యూస్ రెడీ.



ఉసిరి మురబ్బా

కావాల్సిన పదార్థాలు:

ఉసిరి కాయలు(పెద్దవి)- కేజీ

పంచదార - ఒకటింబావు కేజీ

తయారీ విధానం:

ఉసిరికాయలను శుభ్రంగా కడగాలి. కడిగిన ఉసిరి కాయలను ఫోర్కుతో చుట్టూతా గుచ్చాలి. తర్వాత ఒక గిన్నెలో ఉసిరికాయలు వేసి అవి మునిగేంతవరకు నీళ్లు పోసి కొద్దిసేపు ఉంచాలి. తర్వాత ఇంకొక గిన్నెలో నీళు తీసుకొని బాగా మరగనివ్వాలి. మరిగే నీళ్లలో ఉసిరిక కాయలను రెండు నిముషాలు ఉడకనివ్వాలి. ఉడికిన కాయలను పక్కన తీసి పెట్టుకోవాలి. తర్వాత వేరే గిన్నెలో పంచదారను పాకం పట్టి అందులో ఉడికిన ఉసిరి కాయలను వేయాలి. వీటిని ఒకరోజంతా అలాగే ఉంచాలి. తర్వాత రోజు పాకంలో నుంచి ఉసిరి కాయలను తీసి తేమ లేని సీసాలో వేసి భద్రపరుచుకోవాలి. ఇవి మూడు నెల వరకూ నిల్వ ఉంటాయి. మనకెప్పుడు తినాలనిపిస్తే అప్పుడు తినెయ్యడమే.



తేనెతో ఉసిరి కేండీ

కావాల్సిన పదార్థాలు:

ఉసిరికాయలు పెద్దవి - కేజీ

పంచదార-700 గ్రాములు

తయారీ విధానం:

ముందుగా ఉసిరిక కాయలను శుభ్రంగా కడిగి పెట్టుకోవాలి. తర్వాత గ్యాస్‌పై ఒక పాత్రలో నీళు పోసి బాగా మరగనివ్వాలి. మరిగిన నీళ్లలో ఉసిరికాయలను 3 నిముషాలు ఉడకనివ్వాలి. ఉడికిన ఉసిరికాయలను బయటికి తీసి చేతితో ముక్కలు ముక్కలుగా విడగొట్టాలి. విత్తనాలను తీసెయ్యాలి. తర్వాత ఒక గిన్నెలోకి విత్తనాలు లేని ఉసిరిక ముక్కలను తీసుకొని వాటిపై పంచదారను పోయాలి. తర్వాత గిన్నెపై మూత పెట్టి 3 రోజులు అలాగే ఉంచాలి. 3 రోజులయ్యాక చూస్తే చక్కెర కరిగి పాకంలాగా అయి వుంటుంది. వాటిని వడపోసి ఉసిరిక ముక్కలను వేరు చేయాలి. ఆ ముక్కలను 2 రోజులు ప్లేట్‌లో కాని పాలిథిన్ కవర్‌పైనైనా పోసి ఎండబెట్టాలి. తర్వాత ఎండిన ముక్కలలో పంచదార పొడిని కలపాలి. ప్రతిరోజూ 5,6 ముక్కలను తేనేతో కలిపి పిల్లలకు తినిపిస్తే ఆరోగ్యంగా ఉంటారు.

తేనెతో ఉసిరి మురబ్బా

కావాల్సిన పదార్థాలు:

ఉసిరికాయలు-కేజీ

తేనె-సరిపడినంతా

తయారీ విధానం:

ముందుగా ఉసిరికాయలను శుభ్రంగా కడిగి తేమ లేకుండా ఆరనివ్వాలి. ఆరిన కాయలను రెండు ముక్కలుగా కోయాలి. ముక్కల మధ్యలో ఉన్న విత్తనాన్ని తీసివేయాలి. తర్వాత ఒక తేనె బాటిల్‌ను పక్కన ఉంచుకోవాలి. మరొక బాటిల్‌ను శుభ్రంగా కడిగి తేమ లేకుండా. తర్వాత తేమ లేని బాటిల్‌లో ఉసిరిక ముక్కలను వేయాలి. అందులో ఉసిరిక ముక్కలు మునిగేంత వరకూ తేనెను పోయాలి. తర్వాత సీసాను అటు ఇటు కదపాలి.(ముక్కలకు తేనె బాగా కలిసేంతవరకు) సీసా మూతికి ఒక పల్చని గుడ్డను కట్టాలి. తర్వాత ఆ సీసాను రోజుకొక గంట చొప్పున ఆరుబయట పెట్టాలి. 15 రోజుల తర్వాత తినడానికి తేనె మురబ్బా రుచి చూడండి.



అతికిద్దాం

చింటూకి ఈ మధ్య అల్లరి మరీ ఎక్కువైపోయింది. ఒక పక్షి బొమ్మను కత్తిరించి అతికించకుండా వెళ్లిపోయాడు. ఇక్కడిచ్చిన బొమ్మ ఆధారంగా మీరు దాన్ని జాగ్రత్తగా అతికించేయండి.



నేర్చుకుందాం

పిల్లలూ! మీకు బొమ్మలు గీయడమంటే ఎంతో ఇష్టం కదూ! మీ కోసం ఆర్టిస్ట్ అంకుల్ పెంగ్విన్ బొమ్మ ఎలా గీయాలో ఇక్కడిచ్చారు. మీరూ జాగ్రత్తగా ప్రయత్నించండి!



రంగులు అద్దండి



భిన్నమైనదేది

ఈ పట్టికలో కొన్ని వస్తువులను వుంచాం. వాటిలో ఆహారపదార్థాలు కాని వాటిని గుర్తించి సున్నా చుట్టేయండి.



గుర్తించండి

పిల్లలూ! బడికి సంబంధించిన కొన్ని పదాలను ఇక్కడుంచాం! పైనున్న అక్షరాల్లో అవెక్కడున్నాయో గుర్తించి పెన్నుతో మార్క్ చేయండి.

d	b	u	h	b	y	c	y	c	l
c	v	t	i	o	u	f	g	t	p
a	j	e	q	o	t	p	l	a	y
k	h	a	w	k	i	d	b	l	p
r	b	c	r	c	o	m	a	p	a
l	u	h	e	b	m	c	h	g	i
y	e	e	a	n	d	v	d	z	n
i	l	r	d	u	p	n	e	c	t
w	a	v	s	u	m	s	s	z	h
d	f	u	n	i	g	n	k	u	f

book **desk** **fun**

map **paint** **play**

read **sums** **teacher**

తేడాలు గుర్తించండి

ఈ రెండు బొమ్మల్లో 10 తేడాలు ఉన్నాయి. వాటిని గుర్తించి సున్నా చుట్టేయండి.





పామ్ పామ్ స్నోమ్యాన్



పిల్లలూ!మీరు కార్టూన్ ఛానల్‌లో స్నోమ్యాన్‌ని చూసుంటారు కదా. మనింటి దగ్గర దొరికే వస్తువులతో స్నోమ్యాన్ బొమ్మని ఎలా తయారుచేయాలో మేము నేర్పిస్తాం. జాగ్రత్తగా ప్రయత్నించండి.

కావాల్సిన వస్తువులు

పామ్ పామ్ పెద్దది(క్రీమ్/తెలుపు రంగు)-1, పామ్‌పామ్ చిన్నది-1 తెలుపు/క్రీమ్ రంగు), పైప్‌క్లీనర్స్-2, గూగుల్ ఐస్(చిన్నవి)-2, కత్తెర, గమ్, పూసలు(నచ్చిన రంగుల్లో), గుండీలు-3, రిబ్బన్, ఎండు పుల్లలు-2

తయారీ విధానం

ముందుగా రెండు పామ్‌పామ్‌లని తీసుకుని వాటికి సూదితో ఒక దారాన్ని కుట్టాలి. తర్వాత పెద్ద, చిన్న పామ్‌పామ్‌లకు కుట్టిన దారంతో ఆ రెండింటినీ గట్టిగా ముడి వేయాలి. ఇప్పుడు మిగిలిన దారాన్ని కత్తెరతో జాగ్రత్తగా కట్ చేయాలి.

ఇప్పుడు నల్లరంగు గూగుల్ ఐస్‌ను కంటి భాగంలో గమ్‌తో అతికించాలి. నచ్చిన రంగులో చిన్న ఊలు దారం/ ఫెల్ట్ ముక్కను కత్తిరించి ముక్కు భాగంలో అతికించాలి. ఇప్పుడు నీలిరంగు బీడ్స్/గుండీను రెండిటిని మెడభాగం క్రింద అతికించాలి. రెండు ఎండు పుల్లలను తీసుకొని బొమ్మలో చూపిన విధంగా చేతి భాగంలో అతికించాలి. ఇవి పూర్తిగా ఆరిన తర్వాత మెడభాగానికి సరిపోయేలా రిబ్బన్‌ను కట్‌చేసుకుని స్కార్ఫ్‌లా ముడివేయాలి. ఇప్పుడు టోపీ లేదా హెడ్‌సెట్‌ని తయారుచేసుకునేందుకు పైప్‌క్లీనర్లని తీసుకుని బొమ్మలో చూపిన విధంగా పెద్ద యూ ఆకారంలో మడవాలి. మరో పైప్ క్లీనర్‌ను తీసుకుని రెండు సమాన భాగాలుగా కత్తిరించి వాటిని విడివిడి వృత్తాలుగా మడవాలి. ఇప్పుడు వీటిని బొమ్మలో చూపిన విధంగా యూ ఆకారంలో వంచిన పైప్‌క్లీనర్‌కి రెండువైపులాఅతికించాలి.

పద వికాసం - 44

కూర్పు: రావెళ్ళ

ఆధారాలు

అడ్డం

1. విభూది పండు (4)
4. కోపించు (4)
7. తాండ్ర... ఇది ఒక సినిమా (5)
8. తోక తెగిన దాసుడు (2)
10. దర్శించు (2)
11. ఒక నక్షత్రం పేరు (3)
13. ఒక రాష్ట్రం (3)
14. అభిప్రాయం (3)
15. పెళ్లి కొడుకు (3)
16. మొదలు లేని తమిళ హాస్య నటుడు (3)
18. చివరి లేని నడుము (2)
21. ప్రముఖ గాయకుడు (2)
22. దేశాన్ని పాలించే నాయకుడు (5)
24. రాయబడిన 'గజిబిజిగా' (4)
25. నాలుగు అంగాలున్న సేన అట్నుండి (4)

1		2	3	■	4	5		6
	■	7					■	
8	9	■		■		■	10	
11			■	12	■	13		
■		■	14			■		■
15			■		■	16		17
18		■	19	■	20	■	21	
	■	22				23	■	
24				■	25			

నిలువు

1. ఈ బావి ఓ ప్రముఖ కవిగారి రచన (4)
2. ఒక నది (2)
3. కింది నుంచి రక్షించు (3)
4. కాంక్ష (3)
5. పాశం (2)
6. కోపాన్ని సూచించే మాట (4)
9. చంద్రుడు (5)
10. చేతి బొటన వేలు పక్క వేలు (5)
12. ప్రేమ (3)
15. ఆకులు, పువ్వులు పేర్చి కట్టిన మాల (4)
17. తల కిందులైన తల్లి పాలు (4)
19. విశాఖాన నక్షత్రంతో కూడిన పూర్ణిమ (3)
20. అతను, నేను, గంగలలోని తొలి అక్షరాలు (3)
22. మధ్యలేని పిలుపు (2)
23. జీవిత కాలం (2)

సుడోకు

8								
			6			1	2	5
	4					6		
7				4	9	8		1
3	6		7				4	9
					8		5	
	2	1	8		5	3		
5		9				4		
6	3				2			

గతవారం జవాబులు

4	6	8	2	3	1	5	7	9
7	9	2	4	5	6	8	1	3
1	3	5	7	8	9	6	4	2
8	2	4	1	9	5	7	3	6
9	5	3	6	7	2	1	8	4
6	7	1	8	4	3	2	9	5
5	8	7	9	6	4	3	2	1
2	4	6	3	1	7	9	5	8
3	1	9	5	2	8	4	6	7

1 పా	■	2 తా	3 బే	■	4 తా	ర	■	5 చే
6 క	7 వి	■	రీ	■	మ	■	8 గా	టు
■	9 రి	10 వా	జు	■	11 ర	12 త	నం	■
13 న	■	వి	■	14 చం	■	మ్మ	■	15 ప్ర
16 ర	మం	■	17 కొ	ద	వ	■	18 మి	స
దా	■	19 ఆ	■	నం	■	20 త	■	తం
■	21 సం	బ	22 రం	■	23 ణి	డి	24 యం	■
25 విం	త	■	గు	■	కా	■	26 కా	27 పు
దు	■	28 వా	లు	■	29 రి	త్త	■	చ్చె

మేఘం తాకే సరస్సులు

ఆర్కిటిక్ వోల్కానిక్ లేక్

లోమోక్, బాలీ



మాలీ సెమియాచిక్, రష్యా

జావో పర్వతం, జపాన్

పర్వతాగ్రన ఏముంటుంది? శిఖరమా? తీరా అధిరోహించి చూస్తే అక్కడ పర్వతం మధ్యగా లోయ ఏర్పడి నీరు చేరి సరస్సు ఎదురైతే..! విస్మయం పర్వతారోహకుడిదైతే. అబ్బురం ప్రకృతి ప్రేమికుడిది. ఊహాతీతంగా అనిపించే ఎన్నో అద్భుతాలు భూగోళంలో. వాటిల్లో క్రేటర్ సరస్సులు ఒకటి. అగ్నిపర్వతాలు బద్దలయ్యాక లావా అంతా ఎగజిమ్మాక అడుగు ప్రాంతంలో ఖాళీ ఏర్పడి పర్వత శిఖరం కుప్పకూలి ఏర్పడేవి కొన్నయితే. ఉల్కాపాతాల తాకిడికి తయారయ్యేవి కొన్ని, అణు బాంబుల పరీక్షల వల్ల రూపొందినవి కూడా ఉన్నాయి. లక్షల ఏళ్ల ప్రకృతి మార్పులతో కొత్త ఆకారాల్ని పొందే ఈ పర్వత రాజాల్లో కొన్ని స్వచ్ఛమైన నీరున్న సరస్సులుంటే మరికొన్నింటినిలో ఆమ్ల, క్షారాలతో నిండుకున్న చెరువులుంటాయి. రష్యాలోని మాలీ సెమియాచిక్ అగ్నిపర్వతం మీదుండే సరస్సు అలాంటిదే. చుట్టు మంచుకొండల మధ్య ఉండే ఆ పర్వతం నీరు లేత నీలి రంగులో ఉంటుంది. పచ్చ నీటితో కళకళలాడే ఈక్వెడార్‌లోని యాండీస్ పర్వత శ్రేణిలోని క్విలోటోవా సరస్సు అయితే రెండు మైళ్ల వెడల్పుతో ఉంటుంది. 820 అడుగుల లోతుంటుంది! వాతావరణానికి తగ్గట్టు నీటి రంగు మారే జపాన్‌లోని జావో పర్వతం మీదుండే ఒకామా సరస్సు, ఆవిర్లను ఎగదన్నే న్యూజిల్యాండ్‌లోని వైమాంగు పర్వతలోయ ప్రాంతంలోని 'ఇన్‌ఫెర్నల్ బాత్', నక్షత్ర గమనం నిలువు రేఖల్లో ఉంటుందనిపించేంత విశాలమైన (400 చదరపు కి.మీ.) అర్జెంటీనాలోని డెవిల్స్ స్లోప్ ప్రాంతంలోని 'ది సెలెట్షియల్ ఈక్వేటర్', ఇండోనేషియాలోని కొమొడో పర్వతం మీదుండే రంగుల సరస్సుల బృందం, పర్వతాల మధ్య మేఘాలు పుడుతున్నట్టు ప్రతిబింబించే చైనా-ఉత్తర కొరియా మధ్యనుండే తియాంచి హెవెన్ సరస్సు ఇలా ఒక్కో భౌగోళిక అద్భుతం వాటి ఒక్కో వైశిష్ట్యం భూమిని ఎలా చూడాలో ఏం చూడాలో అనే ప్రశ్నను రేపుతాయి.

ఆగోషిమా, జపాన్

ఇన్‌ఫెర్నల్ బాత్, న్యూజిలాండ్

హెవెన్‌లేక్, తియాంచి

ఆంబేద్వీపం, వనౌతు



క్రేటర్‌లేక్, ఒరెగాన్, అమెరికా







పెద్దోళ్ళ కలరింగ్

రంగు పెన్సిళ్లు, క్రేయాన్లతో ఏదో అటాచ్‌మెంట్. బుడ్డిగాడిని కాస్త పక్కకు జరిపి వాడి రంగుల పుస్తకంలో మన గీత గీసేస్తాం. వాడద్దిన పచ్చటి జుట్టుకి నీలం పూలను అద్దేస్తాం. ఒక్కోసారి తెలీకుండానే రంగుల గళ్లు నింపేస్తాం. పెద్దవాళ్లకు ఇదేం చిన్నారి చేష్ట అనకండి కలరిస్ట్‌లు కోప్పడతారు. ఎందుకంటే వారికి కలరింగ్ అంటే అంత ఇష్టం. ఏదో సరదాగా కాకుండా సీరియెస్‌గా కార్యక్రమాలు, పోటీలు కూడా జరిగిపోతున్నాయి. పెద్దోళ్లకే ప్రత్యేకంగా రంగుల పుస్తకాలు వచ్చేశాయి. ఇవి ఓ పెద్ద ఆన్‌లైన్ స్టోర్‌లో బాగా అమ్ముడుపోతున్న పుస్తకాల్లో టాప్‌లో నిలుస్తున్నాయి కూడా. 2010 నుంచి ఈ ట్రెండ్ మొదలైంది. పక్కాగా చెప్పాలంటే 2012 నుంచీ బాగా ఊపందుకున్నాయి వీటి అమ్మకాలు. పుస్తకాలతో పాటు రంగు కలాల్ని జోడించి సెట్‌లు దొరుకుతున్నాయి. చికాకుగా ఉంటేనో, ఏం తోచకుంటేనో రంగులు అద్దడం మొదలెడితే హాయిగా ఉంటుందని చాలా మంది కలరిస్ట్‌లు చెబుతున్నారు. మరికొందరేమో ఇదో ధ్యానంలా అనిపిస్తోందని రంగుల అద్దడంపై శ్రద్ధ పెడితే మిగతా అంతా మరిచిపోయి ధ్యాస కుదురుతోందని అంటున్నారు. ఈ పుస్తకాల్లో పడి బుద్ధి నింపేసుకుంటే మనసు నిండిపోయిన రంగుల ప్రపంచం ఆవిష్కృతమవుతోందని చెప్పేవాళ్లున్నారు. చికిత్స, ధ్యానం, బుద్ధిసంతుష్టి అని అప్పుడే అనేయకండని కొట్టిపారేస్తున్నోళ్లు ఉన్నారు. చికాకు తగ్గడమేమో కానీ త్వరగా పూర్తిచేయాలి, మొత్తం పూర్తి చేయాలనే అబ్‌సెషన్ పెరిగి మరో రకం మానసిక సమస్యగా మారుతోందని కొందరి వాదన. ఇదో కళ అంటే అదెలా అవుతుంది ఎవరో వేసిన డిజైన్లలో మనం రంగులు నింపి ఆర్ట్ అనేస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఎవరేమంటే ఏం కానీ, అప్పుడప్పుడు ఓ కలరింగ్ ఇచ్చుకుంటే భలే ఉంటుందిలెండి.





Check List

Book Number	KNSR02B148	Date	03/09/22
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared By	Mounika	Cutting By	Mosini
Scanned By	Shameera	Pages	29